వాస్తవాలు పలుకు DD9 TGTEL/26/A2635

వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 122 | 11-11-2026 | శుక్రవారం | పేజీలు: 10 | వెల: 3/-

గ్రామాల సొంత ఆదాయం..
గ్రామాల అవసరాలకే

73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో నిర్ణయం

ట్రెజరీ నిబంధనలతో నిధుల జాప్యం

జీపీల బ్యాంకు ఖాతాల్లోకే సొంత ఆదాయం

గ్రామాల అభివృద్ధికి

నిధుల వినియోగం సులువు



2



తూంకుంటలో అక్రమార్కుల బరితెగింపు..!

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి కేటాయించిన స్థలం స్వాహా..!

- సర్వే నంబర్ 156 కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమి గల్లంతు..!
- కైంకర్యం చేసిన భూమి విలువ రూ.40 కోట్ల పైమాటే ..!
- నిజాలు నిగ్గు తేల్చాలంటున్న స్థానికులు..!
- పత్తాలేని రెవెన్యూ అధికారులు..!
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం..!
- అంతా మాజీ సర్పంచ్ కనుసన్నల్లోనే అక్రమాల తంతు..!

10

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పర్వం కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూంకుంట డివిజన్‌లో హైదరాబాద్–కరీంనగర్ రాజీవ్ రహదారి పక్కనే కోట్ల విలువైన ప్రభుత్వ, కాందిశీకుల భూములపై అక్రమార్కుల కన్ను పడినట్లు తెలుస్తోంది. తాజాగా ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలాన్నే ఆక్రమించిన ఘటన వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. కోట్ల విలువైన ప్రజా ఆస్తులు కళ్లముందే కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశ్నిస్తామనే సస్పెండ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సభ్యుల సస్పెన్షన్‌పై కేటీఆర్ ఆగ్రహం

కాంగ్రెస్ పాలనలో రేవంత్ కుటుంబానికే లబ్ధి

రూ.200 కోట్ల భూమి కేటాయింపుపై ప్రశ్న

సీఎం సోదరుడి కంపెనీకి భూమి ఎలా ఇచ్చారని నిలదీత

అనుముల అన్నదమ్ముల దోపిడీపై భాజపా మౌనమెందుకని ప్రశ్న

ఫ్యూచర్ సిటీపై పోరాటం చేస్తామని ప్రకటన

రంగారెడ్డి జిల్లాలో సదస్సులు నిర్వహిస్తామని వెల్లడి

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టీకరణ

ఈడీ విచారణకు ఆదేశించాలని డిమాండ్

సస్పెన్షన్ ఎత్తితే అసెంబ్లీకి వస్తామని ప్రకటన

డీడీ9 వార్త, హైదరాబాద్

అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఒక్క రేవంత్‌రెడ్డి కుటుంబం మాత్రమే బాగుపడిందని విమర్శించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు పంపడం ద్వారా ప్రభుత్వంపై ప్రశ్నలు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న భూకేటాయింపులు, ఇతర నిర్ణయాలపై అసెంబ్లీలో ప్రశ్నించేందుకు ప్రయత్నించామని కేటీఆర్ తెలిపారు. సుమారు రూ.200 కోట్ల విలువైన భూమిని సీఎం సోదరుడికి చెందిన కంపెనీకి ఎలా కేటాయించారనే అంశాన్ని సభలో లేవనెత్తాలని భావించామని చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన విషయాలన్నీ మిగతా 2లో..



పేదల ఆత్మగౌరవమే లక్ష్యం..

పేదలను దూర ప్రాంతాలకు

తరలించే విధానం లేదు

ఖరీదైన ప్రాంతాల్లోనూ

పేదలకు ఇళ్ల నిర్మాణం

ప్రతి నియోజకవర్గాన్ని

యూనిట్‌గా తీసుకుని ఇళ్ల మంజూరు

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో

పూర్తి పారదర్శకత

డ్రా అనంతరం లబ్ధిదారుల

ఇళ్ల వద్దే భౌతిక పరిశీలన

ఉపాధికి దూరం కాకుండా ఇళ్ల కల్పన

డీడీ9 వార్త, హైదరాబాద్

పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారు నివసించే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం శాసన సభలో ఎమ్మెల్యేలు మనోహరరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మేడేపల్లి సత్యం, అక్బరుద్దీన్, వెంకట్రామిరెడ్డి తదితర సభ్యుల ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. పేదలను వారి జీవనోపాధికి దూరంగా మిగతా 2లో..



డిజిటల్ వేదికలపై ఆంక్షలు ఉండాలి

చిన్నారులకు రక్షణ అవసరం

సోషల్ మీడియా వినియోగంపై

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

డిజిటల్ వేదికలపై హద్దులు ఉండాలి

ఆన్‌లైన్ వేధింపులపై ఆందోళన

మైనర్ల భద్రతపై దృష్టి

కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు


రక్షణ చర్యలపై వివరణ కోరిన ధర్మాసనం

సోషల్ మీడియా వినియోగంపై పిటిషన్

పిల్లలపై ఆన్‌లైన్ ప్రమాదాల ప్రస్తావన

నిబంధనల అవసరాన్ని గుర్తించిన కోర్టు

తదుపరి విచారణకు కేసు



2

‘తమ్ముడూ విజయ్..’ జైల్లో
నా దవడ విరిగింది నిజమే!

తమిళనాడు సీఎం విజయ్‌కు

మాజీ సీఎం స్టాలిన్ కౌంటర్

దవడ గాయం నాటి

ఘటన గుర్తుచేసుకున్న స్టాలిన్

ఎమర్జెన్సీ రోజుల్లో జైలు జీవితం

అనుభవించానని వెల్లడి

చిత్రహింసలకు గురయ్యానని

ఆవేదన..పోలీసులు కొట్టారని ఆరోపణ

పోరాటం తమకు

కొత్త కాదని వ్యాఖ్య..డీఎంకే

చరిత్రలో తానూ భాగమేనని స్పష్టం

డీడీ9 వార్త, నేషనల్‌బ్యూరో

తమిళనాడు అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను అనుకరిస్తూ సీఎం విజయ్ చేసిన సంజ్ఞపై డీఎంకే నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో..స్టాలిన్ దీటుగా స్పందించారు. ‘తమ్ముడూ విజయ్..’ అంటూ ఎక్స్ వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ సమయంలో తాను ఎదుర్కొన్న జైలు జీవితాన్ని, చిత్రహింసలను గుర్తుచేసుకున్నారు.

‘జైల్లో చిత్రహింసలు అనుభవించాం’

197577 మధ్య ఎమర్జెన్సీ సమయంలో కరుణానిధి నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం రద్దయిన విషయాన్ని స్టాలిన్ ప్రస్తావించారు. అప్పట్లో డీఎంకే యువజన విభాగానికి నాయకత్వం మిగతా 2లో..





ఉద్యోగులు, పెన్షనర్లకు
మెరుగైన వైద్యం

మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

ఈహెచ్ఎస్‌లో 17 లక్షల మందికి పైగా లబ్ధిదారులు

అర్హులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు

ఓటీపీతో కార్డు డౌన్‌లోడ్ సదుపాయం

ఈహెచ్ఎస్‌కు రూ.1,056 కోట్ల బడ్జెట్

నెలకు రూ.88 కోట్ల నిధులు సమకూరుతున్నాయని వెల్లడి

921 ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ సేవలు

114 ప్రభుత్వ ఆసుపత్రులు, 807 ప్రైవేట్ ఆసుపత్రులు

రాష్ట్రవ్యాప్తంగా 37 వెల్‌నెస్ కేంద్రాలు

ఇప్పటివరకు 12 జిల్లాల్లో వెల్‌నెస్ కేంద్రాలు

8,511 కేసులకు రూ.55.14 కోట్ల ప్రీఆథరైజేషన్

డీడీ9 వార్త, హైదరాబాద్

ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్ఎస్ సదుపాయాన్ని అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు.



అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి తెలిపారు. ఓటీపీ ఆధారంగా హెల్త్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. డిజిటల్ విధానంలో కార్డులు అందుబాటులోకి రావడం వల్ల లబ్ధిదారులకు ఆరోగ్య సేవలు పొందడంలో మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈహెచ్ఎస్ పథకం కోసం ఏడాదికి రూ.1,056 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు మిగతా 2లో..



చిన్నారెడ్డి ఏం చేయబోతున్నాడు..?

వేటు పడగానే సొంత

వ్యవసాయక్షేత్రానికి

చిన్నారెడ్డి

ప్రభుత్వ, పార్టీ పెద్దల

మీద నో కామెంట్స్

ప్రభుత్వ పదవి నుంచి

తప్పించినా అలాగే

ఉన్న పార్టీ పోస్ట్

కాంగ్రెస్‌ను

వదలబోరంటున్న

చిన్నారెడ్డి

సన్నిహితులు

డీడీ9 వార్త, హైదరాబాద్

మాజీ మంత్రి చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటారా? లేక రాజీనామా చేసి వేరేదారి చూసుకుంటారా? పోస్ట్ ఊస్టింగ్ తర్వాత సైలెంట్‌గా తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిపోయిన ఫార్టీ ఇయర్స్ హస్తం వీరవిధేయుడు అక్కడ ఏం చేస్తున్నారు? ఆయన సైలెంట్ మోడ్ వెనకున్న స్కెచ్ ఏంటి? కొడుకు భవిష్యత్‌కు హామీ దొరికితే పక్క చూపు చూస్తారన్న ప్రచారంలో నిజమెంత? అసలు చిన్నారెడ్డి గురించి వనపర్తి విశ్లేషణలేంటి? వనపర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంది. నియోజకవర్గం గోపాల్‌పేటలో మిగతా 2లో..

ప్రశ్నిస్తామనే సస్పెండ్

మొదటిపేజీ తరువాయి

బయటకు వస్తాయనే భయంతోనే బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని ఆరోపించారు. అనుముల అన్నదమ్ముల దోపిడీపై భాజపా ఎందుకు మాట్లాడటం లేదని* కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రంలో జరుగుతున్న భూకేటాయింపులు, ప్రభుత్వ నిర్ణయాలపై భాజపా తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్న నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా డిఫెన్స్, ఏరోస్పేస్ కంపెనీ ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ''దోచుకున్నది అంతరిక్షంలో దాచుకునేందుకు చేస్తున్నారు'' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి కేటీఆర్ ఎలాంటి ఆధారాలను వెల్లడించలేదు.

ఫ్యూచర్ సిటీ విషయంలో పారిశ్రామిక వేత్తలు బలిపశువులు కావొద్దని కేటీఆర్ హెచ్చరించారు. ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు ఉండదంటూ ప్రభుత్వ ప్రణాళికలపై విమర్శలు చేశారు. ఈ అంశంపై రంగారెడ్డి జిల్లాలోని గ్రామాల్లో సదస్సులు నిర్వహించి ప్రజలకు వివరిస్తామని చెప్పారు.

ఫ్యూచర్ సిటీ భూకేటాయింపులు, పెట్టుబడుల విషయంలో బీఆర్ఎస్ అన్ని మార్గాల్లో పోరాటం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న విధానాలను సమీక్షిస్తామని కేటీఆర్ అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భూములను పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తామని చెప్పారు. పెట్టుబడులు పెట్టే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేస్తే నేరుగా అసెంబ్లీకి వెళ్లి చర్చలో పాల్గొంటామని కేటీఆర్ ప్రకటించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ నిర్ణయాలపై సభలోనే ప్రశ్నలు సంధిస్తామని తెలిపారు. ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం ద్వారా ప్రజా సమస్యలపై చర్చను అడ్డుకోవడం సరికాదని విమర్శించారు.

అసెంబ్లీలో సీఎం టీమ్‌కు సంబంధించిన ఫేక్ ఖాతాను ప్రస్తావించి సభను తప్పుదోవ పట్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఆ ఫేక్ ఖాతాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు కూడా ఇస్తామని కేటీఆర్ వెల్లడించారు.

బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్, ఫ్యూచర్ సిటీ భూకేటాయింపులు, సీఎం కుటుంబంపై కేటీఆర్ చేసిన ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి పెంచాయి. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు న్యాయపోరాటం కూడా చేస్తామని కేటీఆర్ ప్రకటించడంతో ఈ అంశాలు రానున్న రోజుల్లో మరింత రాజకీయ వివాదానికి దారితీసే అవకాశం ఉంది.



పేదల ఆత్మగౌరవమే లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి

30-40 కిలోమీటర్ల అవతలికి పంపించే విధానం తమ ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎకరం రూ.150-200 కోట్లు విలువ చేసే ప్రాంతాల్లో కూడా పేదవాడి ఆత్మగౌరవానికి తగినట్లుగా ఇల్లు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని మంత్రి తెలిపారు. డ్రాలో ఎంపికైన ప్రతి లబ్ధిదారుడిని అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా పరిశీలిస్తున్నారని చెప్పారు.

ఇతర నియోజకవర్గాలకు చెందిన వారు డ్రాలో ఎంపికైనట్లు తేలితే వారి పేర్లను తప్పనిసరిగా తొలగిస్తామని సభ సాక్షిగా స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఉచితంగా అందించలేదని, తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5 లక్షలు అందిస్తున్నామని మంత్రి చెప్పారు. రూ.5 లక్షలు సరిపోవడం లేదని పలువురు సభ్యులు సూచించారని, ఆ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిపారు. గతంలో రాజకీయ వివక్షతో ఇళ్ల కేటాయింపులు జరిగాయని విమర్శించిన మంత్రి.. తమ ప్రభుత్వం మాత్రం అర్హతే ప్రామాణికంగా ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు. ప్రతిపక్ష సభ్యులు సూచించిన అర్హులైన పేదల పేర్లను కూడా పరిశీలించి, అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఎక్కడైనా అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల కోసం గుర్తించిన ప్రభుత్వ స్థలాలు, సేకరించిన భూముల్లో ఇంకా కేటాయింపులు జరగని స్థలాలను గుర్తించి, అర్హులైన పేదలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నెల రోజుల్లోగా ఆయా నియోజకవర్గాల్లో అర్హులైన పేదలకు ఈ స్థలాలు అందించేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. దశాబ్దాలుగా గుడిసెల్లోనే జీవిస్తున్న పేదలకు రెండో విడతలో శుభవార్త అందిస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన సుమారు 59 వేల గుడిసెలను రెండో విడతలో ప్రాధాన్యతగా తీసుకుని ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలోని 20 నియోజకవర్గాల్లో పైలట్ మోడల్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారి భౌతిక పరిశీలన పూర్తిచేసి తుది జాబితా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాది బోనాల పండుగ నాటికి హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌లో గృహప్రవేశాలు జరిగేలా కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లలోనూ ఇదే విధానాన్ని పైలట్ మోడ్‌లో అమలు చేస్తున్నామని, అవసరమైతే మున్సిపాలిటీల్లోనూ పరిశీలిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిబంధనలను సడలించాలని సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మేడిపల్లి సత్యం, మనోహర్ రెడ్డి కోరారు. స్లాబ్ ఏరియాను 750ఎస్ఎఫ్ఐ నుంచి 1000ఎస్ఎఫ్ఐకి పెంచాలని మేడిపల్లి సత్యం సూచించారు. జీవనోపాధి కోసం తీసుకున్న ఆటోలు, ట్రాక్టర్లతో పేరుతో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంలేదని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలను మాఫీ చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లకు మాత్రం నిధులివ్వడంలేదని మనోహర్ రెడ్డి విమర్శించారు. పేదవాళ్లకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, నిబంధనలు సరిగ్గానే ఉన్నాయని సభ్యులు వెంకట్రామిరెడ్డి అన్నారు. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతుంటే కాంగ్రెస్ సభ్యులు కామెంట్స్ చేశారు. దీంతో స్పందించిన వెంకట్రామిరెడ్డి' నేను ఇందిరమ్మ పథకం గురించి మాట్లాడుతున్న.. మీరు రాజకీయం చేయొద్దు.. రాజకీయం చేద్దామంటే..చేద్దాం. మీరు నాకు నీతులు చెప్పొద్దు. నా నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీ పేరుతో 350ఇండ్లను ఆమోదించలేదు. ఆర్డీఓ కూడా స్పందిస్తలేరు. రోజు వెళ్లి నమస్తే పెట్టమంటే పెడతా' అని ఘాటుగా స్పందించారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం

మొదటిపేజీ తరువాయి

దామోదర్ రాజనర్సింహ తెలిపారు. నెలకు రూ.88 కోట్ల నిధులు సమకూరుతున్నాయని వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ వంతుగా 1.5 శాతం చొప్పున చెల్లిస్తుండగా.. ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని చెల్లిస్తోందని చెప్పారు.

లబ్ధిదారులకు విస్తృతంగా వైద్య సేవలు అందించేందుకు 921 ఆసుపత్రులను ఈహెచ్ఎస్ పరిధిలోకి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. వీటిలో 114 ప్రభుత్వ ఆసుపత్రులు, 807 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. ఈ ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37 వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మరో 25 వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉందని వివరించారు. ఈ కేంద్రాల ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.

ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్ల మేర ప్రీఆథరైజేషన్ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈహెచ్ఎస్ ద్వారా వైద్య చికిత్స పొందుతున్న ఉద్యోగులు, పెన్షనర్లకు అవసరమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

మణుగూరు లో ఘనంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..

మణుగూరు. సెప్టెంబర్ 10(డి డి 9వార్త)

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను మణుగూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరీనాకి నవీన్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్ ,ల ఆధ్వర్యంలో మణుగూరు హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్డు వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం ,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాముల పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని ఆ మహనీయురాలు గారి ఆశయాలను అందరూ కొనసాగించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి బాబు, పాతూరు వెంకన్న, మణుగూరు మండల రజక సంఘం అధ్యక్షులు ఘంటసాల శ్రీను, మైనారిటీ సెల్ అధ్యక్షులు రహీం భాష, మణుగూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బర్ల శ్వేతన్, పట్టణ అధ్యక్షులు పోడుతూరి రవి, బత్తుల శ్రీను ,దొడ్డపినేని మధుకుమార్, కొర్లకుంట అప్పారావు,SK సలీం ,వాసంశెట్టి వెంకట్రావు, పల్లం నాగేశ్వరరావు, పొడుతూరి నానాజీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , వేముల స్వరూప, చప్పిడి మాధురి, షబానా తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ వేదికలపై ఆంక్షలు ఉండాలి

- **చిన్నారులకు రక్షణ అవసరం**
- **సోషల్ మీడియా వినియోగంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**
- **డిజిటల్ వేదికలపై హద్దులు ఉండాలి**
- **ఆన్‌లైన్ వేధింపులపై ఆందోళన**
- **మైనర్ల భద్రతపై దృష్టి**
- **కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

డీడీ9 వార్త. నేషనల్‌బ్యూరో

చిన్నారులు సోషల్ మీడియా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించే విషయంలో తగిన రక్షణ చర్యలు అవసరమని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పిల్లలు డిజిటల్ వేదికలను సులభంగా వినియోగించే అవకాశం ఉన్నందున.. వారి భద్రత కోసం తగిన హద్దులు, రక్షణ వ్యవస్థలు ఉండాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది. మైనర్లు సోషల్ మీడియా, ఇతర ఆన్‌లైన్ వేదికలను వినియోగించడంపై రక్షణ కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ముఖ్యంగా పిల్లలు ఆన్‌లైన్ వేధింపులు, హానికరమైన కంటెంట్, ఇతర డిజిటల్ ప్రమాదాలకు గురయ్యే అవకాశాలపై పిటిషన్‌లో ఆందోళన వ్యక్తమైంది.

కేంద్రానికి నోటీసులు

చిన్నారులను ఆన్‌లైన్ వేధింపులు, ఇతర ప్రమాదాల నుంచి రక్షించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఈ అంశంపై కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఐటీ చట్టం, 2021 ఐటీ నిబంధనలు, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం తదితర చట్టపరమైన వ్యవస్థలు అమల్లో ఉన్నాయని పేర్కొంది. ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ బుల్లీయింగ్, హానికరమైన కంటెంట్, డిజిటల్ వ్యసనం వంటి అంశాలపై రక్షణ అవసరాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది.

పిల్లల సోషల్ మీడియా వినియోగంపై వయో పరిమితులు, కంటెంట్ నియంత్రణ, ప్రైవసీ రక్షణ, యూజర్ వెరిఫికేషన్ వంటి అంశాలపై ఇటీవల పలు న్యాయపరమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి.

చిన్నారెడ్డి ఏం చేయబోతున్నాడు..?

మొదటిపేజీ తరువాయి

ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి... సొంత పార్టీకే చెందిన స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డిని గట్టిగా టార్గెట్ చేశారు. అదే ఊపులో కాంగ్రెస్ అధిష్ఠానం డబ్బులకు టిక్కెట్లు ఇచ్చిందని, అవసరమైతే పార్టీలోనే ఉంటూ జీవన్‌రెడ్డిలా తిరగబడతానంటూ హాటు ఘాటు కామెంట్స్ చేశారు. ఈ ఎపిసోడ్‌ను ఎమ్మెల్యే మేఘారెడ్డి సీరియస్‌గా తీసుకుని...గాంధీభవన్ మీదుగా ఏఐసీసీ దాకా వెళ్ళారు. ఇక కాంగ్రెస్ క్రమశిక్షణా సంఘం కూడా వేగంగా స్పందించి చర్యలకు సిఫారసు చేయడంతో వేటు పడింది. ఇక పదవి నుంచి తప్పించారన్న ప్రకటన రాగానే తన వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యక్షమయ్యారు చిన్నారెడ్డి. కానీ... అటు పార్టీ పెద్దలపై కాని, ఇటు ప్రభుత్వ పెద్దల మీదగానీ...ఎక్కడ బహిరంగ వ్యాఖ్యలు చేయలేదాయన. కానీ... తన అనుచరుల దగ్గర మాత్రం... నాకు పదవి మీద ధ్యాస లేదని, అది ఉన్నా, లేకున్నా చిన్నారెడ్డికి గౌరవం ఉందని, ఆ గౌరవంతోనే నమ్ముకున్న వారికి పనులు అవుతాయని అన్నారట. నాకు ప్లానింగ్ కమిషన్ పదవిని టిల్ ఫరదర్ ఆర్డర్స్ అంటూ ఇచ్చిన సంగతి గుర్తు చేసినట్లు మాట్లాడుకుంటున్నారు. పదవి ఉన్నప్పుడే ప్రోటోకాల్ సదుపాయాన్ని వదులుకున్నానంటూ చెప్పుకొచ్చినట్లు తెలిసింది. ఆ ఎపిసోడ్ తర్వాత ముఖ్యమంత్రిని కలిసే ప్రయత్నం కూడా చేయలేదని అన్నారాయన. ఆ సంగతి ఎలా ఉన్నా...ఒక పాయింట్ మీద రాజకీయ వర్గాలతో పాటు కాంగ్రెస్ శ్రేణుల్లో కూడా డౌట్ కొడుతోందట. చిన్నారెడ్డిని ప్రభుత్వ పదవి నుంచి తప్పించినా... పార్టీ పరంగా ఏఐసీసీ సెక్రెటరీ పోస్ట్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ పరిస్థితిలో ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారా? లేక టాటా..బైబై అంటారా అన్న చర్చలు జోరుగా జరుగుతున్నాయి.

అయితే... ఆయన పార్టీకి విధేయుడు, 48 ఏళ్ళుగా కాంగ్రెస్ లైన్ దాటని గాంధీ కుటుంబ సన్నిహితుడని, అలాంటి నాయకుడు మారే ప్రసక్తే లేదంటున్నారు సన్నిహితులు. వనపర్తిలో పార్టీని నిలబెట్టిందే ఆయన అంటూ... పక్క చూపులు ఉండబోవని చెబుతోంది మాజీ మంత్రి శిబిరం. కానీ... బయటి లెక్కలు మాత్రం వేరుగా వినిపిస్తున్నాయి. మారిన పొలిటికల్ ఇక్వేషన్స్‌తో ఏదైనా సాధ్యమేనని అంటున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి బలోపేతం కావడం, కాంగ్రెస్‌లో జరిగిన అవమానాల కారణంగా చిన్నారెడ్డి మారిపోవడం ఖాయమనే అభిప్రాయం వనపర్తి పొలిటికల్ సర్కిల్స్‌లో ఉంది. తన కుమారుడి రాజకీయ భవిష్యత్‌కు హామీ ఇస్తే.... ఆయన బీఆర్ఎస్‌లో చేరతారని, ఆ ఉద్దేశ్యంతోనే... మరో జీవన్ రెడ్డి అవుతానంటూ కామెంట్ చేసి ఉండవచ్చని కొందరు విశ్లేషిస్తున్నారు.

దీనికి తోడు చిన్నారెడ్డి సోషల్ మీడియా పేజీల్లో పెట్టే వివిధ పోస్టులు కూడా ఏ పార్టీకి సంబంధం లేకుండా తన ఒక్కడి ఫోటోతో ఉన్నవే పెడుతున్నారు. ఇక ఇదే సమయంలో...సీఎం రేవంత్ రెడ్డితో సాన్నిహిత్యం ఉన్న చిన్నారెడ్డికి ఎక్కడ పొరపొచ్చాలు వచ్చాయి? అసలు గ్యాప్‌కు కారణమేంటంటూ వెతికే పనిలో సీరియస్‌గా ఉన్నారు కొందరు. చిన్నారెడ్డి తనకు రాజ్యసభ సీటు అడిగి భంగపడ్డారని కొందరు, ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కట్టబెట్టాలనే ప్రతిపాదనను సియం రేవంత్ రెడ్డి తోసిపుచ్చినందుకేనని మరి కొందరు రకరకాలుగా విశ్లేషిస్తున్నారు. ఆ ఫ్రస్ట్రేషన్‌లోనే ఘాటు వ్యాఖ్యలు చేసి వేటుకు గురయ్యారంటూ స్థానికంగా చర్చించుకుంటున్నారు. ఆయన పార్టీ వీడకపోవచ్చని సన్నిహితులు చెబుతుండగా... మారే వాతావరణమే కనిపిస్తోందన్నది పొలిటికల్ అనాలసిస్. దీంతో.... భవిష్యత్ కార్యాచరణపై ఉత్కంఠ పెరుగుతోంది.



గ్రామాల సొంత ఆదాయం.. గ్రామాల అవసరాలకే

- **73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో నిర్ణయం**
- **ట్రెజరీ నిబంధనలతో నిధుల జాప్యం**
- **జీపీల బ్యాంకు ఖాతాల్లోకే సొంత ఆదాయం**
- **గ్రామాల అభివృద్ధికి నిధుల వినియోగం సులువు**

డీడీ9 వార్త. హైదరాబాద్

తెలంగాణలో గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతం , సత్వర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం-2018లోని సెక్షన్ 70, సబ్ సెక్షన్ 3కు ప్రతిపాదించిన కీలక సవరణ బిల్లును పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గ్రామాలకు వచ్చే సొంత ఆదాయం నేరుగా గ్రామాల అవసరాలకే వేగంగా ఉపయోగపడాలనే సంకల్పంతో ఈ చట్ట సవరణను తీసుకువచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం పెంచడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని స్పష్టం చేశారు.

స్వయం పాలనకు

73వ రాజ్యాంగ సవరణే స్ఫూర్తి

దేశంలో గ్రామీణ స్థానిక సంస్థలను బలోపేతం చేయడం కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణను తీసుకువచ్చిందని మంత్రి సీతక్క గుర్తుచేశారు. గ్రామ పంచాయతీలు కేవలం ప్రభుత్వ పథకాలను అమలు చేసే ఏజెన్సీలుగా మిగిలిపోకూడదని, ప్రజలకు అత్యంత చేరువగా ఉండే స్వయం పాలనా సంస్థలుగా ఎదగాలన్నదే ఆ సవరణ ముఖ్య ఉద్దేశమని వివరించారు. స్థానిక సంస్థలకు తగిన అధికారాలు, బాధ్యతలతో పాటు ఆర్థిక వనరులను కల్పించినప్పుడే పరిపాలన మెరుగవుతుందని, అందుకే పంచాయతీలకు పన్నులు, సుంకాలు వసూలు చేసుకునే హక్కులు లభించాయని ఆమె పేర్కొన్నారు.

ట్రెజరీ నిబంధనలతో

ఇన్నాళ్లూ నిధుల జాప్యం

గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణ, పారిశుధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం , సురక్షిత తాగునీటి సరఫరా వంటి నిత్యావసర పౌర సేవల బాధ్యత పంచాయతీలదేనని మంత్రి వివరించారు. అయితే ఇన్నాళ్లూ గ్రామ పంచాయతీలు వసూలు చేసుకునే సొంత ఆదాయ నిధులను ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలో జమ చేయాల్సి వచ్చేది. అత్యవసర పనులకు ఆ డబ్బును ఉపయోగిద్దామంటే ట్రెజరీ అనుమతులు, సుదీర్ఘమైన పత్రాల ప్రక్రియ వల్ల తీవ్ర ఆలస్యం జరిగేదని, ఫలితంగా పంచాయతీల వద్ద నిధులున్నా ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడేవారని ఆమె గుర్తుచేశారు.

ఇకపై నేరుగా బ్యాంకు

ఖాతాల్లోకే సొంత నిధులు

గ్రామంలో డ్రైనేజీ లీకేజీ, తాగునీటి పైప్‌లైన్ల రిపేర్లు, పారిశుధ్య అత్యవసర పనులు వచ్చినప్పుడు పంచాయతీకి తక్షణమే నిధులు అందుబాటులో ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని మంత్రి సీతక్క చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ల గ్రాంట్లు నేరుగా పంచాయతీ బ్యాంకు ఖాతాల్లోకే ఎలా అవుతున్నాయో, అదే విధంగా ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయం కూడా నేరుగా జీపీల బ్యాంకు ఖాతాల్లోనే జమ అయ్యేలా ఈ చట్ట సవరణ తోడ్పడుతుందని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక సవరణ ద్వారా తెలంగాణలో గ్రామ పంచాయతీలకు పూర్తిస్థాయి ఆర్థిక స్వేచ్ఛ లభించి స్థానిక స్వపరిపాలన మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

'తమ్ముడూ విజయ్..' జైల్లో నా దవడ విరిగింది నిజమే!

మొదటిపేజీ తరువాయి

వహించిన తాను అరెస్టయ్యానని తెలిపారు. జైలులో చిత్రహింసలు అనుభవించామని చెప్పారు. కుష్టువ్యాధిగ్రస్తులతో కలిసి తమను ఉంచారని, తాము ఉన్న గదిలో ఒక్క బాత్రూమ్ మాత్రమే ఉండేదని వివరించారు. చుట్టూ దుర్వాసన ఉన్నప్పటికీ అక్కడే నిద్రించాల్సి వచ్చేదని పేర్కొన్నారు. పోలీసులు రాత్రిపూట నిద్రపోనివ్వకుండా లాఠీలు, బూట్లతో కొట్టేవారని ఆరోపించారు. తమను కొట్టేందుకు జీవిత ఖైదీలను నియమించారని చెప్పారు. తనతో పాటు జైలులో ఉన్న ఓ వ్యక్తి అక్కడే మృతి చెందాడని గుర్తుచేసుకున్నారు.

'నా దవడ ఎముకలు విరిగాయి'

ఆ దాడిలో తన దవడ ఎముకలు విరిగిపోయాయని స్టాలిన్ తెలిపారు. తనకు తగిలిన దెబ్బల గుర్తులు ఇప్పటికీ ఉన్నాయని చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న చాలామందికి, ముఖ్యంగా తమిళులు, తమిళనాడు కోసం పోరాడిన వారికి ఇలాంటి అణచివేత ఎదురైందన్నారు. తాము ఆ అనుభవాల నుంచి బయటపడ్డామని, పోరాడటం, అందుకు ఎదురయ్యే పర్యవసానాలను ఎదుర్కోవడం తమకు కొత్త కాదని వ్యాఖ్యానించారు.


'అది డీఎంకే చరిత్ర'

తాను స్ఫూర్తిగా భావించే అన్నాదురై కాలం నాటి చరిత్ర ఇదేనని స్టాలిన్ అన్నారు. అదే డీఎంకే చరిత్ర అని పేర్కొన్నారు. అందులో తాను భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు. తన పోరాటం, తన జీవితం గురించి తెలుసుకోవాలని విజయ్‌కు సూచించారు. తన గురించి విజయ్‌కు నిజాలు తెలియవని వ్యాఖ్యానించారు.

విజయ్ సంజ్ఞపై వివాదం

సెప్టెంబర్ 7న అసెంబ్లీలో విజయ్ డీఎంకే ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ సమయంలో తన దవడను పైకెత్తుతున్నట్లుగా విజయ్ ఓ సంజ్ఞ చేశారు. అది స్టాలిన్‌ను ఉద్దేశించినదేనంటూ డీఎంకే నేతలు తీవ్రంగా విమర్శించారు. దీనిపై విజయ్ వివరణ ఇస్తూ.. ఆ సంజ్ఞ అనుకోకుండా జరిగిందని, ఉద్దేశపూర్వకంగా చేయలేదని పేర్కొన్నారు.







గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై బీజేపీ నాయకుల వినతి

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బోధన్ పట్టణంలో శానిటేషన్, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. పట్టణ అధ్యక్షుడు పసుపు లేటి గోపి కిషన్ నేతృత్వంలో ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలసి మాట్లాడారు. 38 వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని, దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. గణేష్ మండపాల వద్ద అన్నదానాల సమయాల్లో తాగునీటి సరఫరా, విస్తళ్ల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. బోధన్, శక్కర్‌నగర్, జూనియర్ కళాశాల బావి, పసుపు వాగు ప్రాంతాల్లో నిమజ్జనం కోసం క్రేన్లు సిద్ధం చేయాలని, బైపాస్ రోడ్డులో లైట్లు అమర్చి, శోభాయాత్ర మార్గాల్లో ప్రమాదకర విద్యుత్ వైర్లను తొలగించాలని విన్నవించారు. జూనియర్ కళాశాల బావి చుట్టూ ఇనుప జాలి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, మాజీ కౌన్సిలర్లు గొడుగు ధర్మపురి, మాసిని వినోద్, ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, బీజేవైఎం అధ్యక్షుడు గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ లో కన్నులపండువగా నందీశ్వరుని కళ్యాణం

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

ఎడ్ల పొలాల అమావాస్య సందర్భంగా బోధన్ పట్టణంలో పెద్దగా మారుతీ మందిరంలో నందీశ్వరుని కళ్యాణ మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా సాగింది. స్థానిక అజయ్ వడియార్ నివాసం నుంచి తీసుకువచ్చిన వృషభాలకు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం ఆలయంలో స్వామివారి కళ్యాణ తంత్రాలను వైభవంగా జరిపించారు. ఈ పూజా కార్యక్రమాలు ఈవో నాయకం రాములు పర్యవేక్షణలో సాగగా, అర్చకులు ప్రవీణ్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ్ అధ్యక్షుడు లక్ష్మణరావు పాటిల్, జంగం సమాజ అధ్యక్షుడు నరసింగప్ప, రేణుక ఎల్లమ్మ ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



దళిత స్పీకర్‌ను అవమానిస్తే సహించం

- **ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ హెచ్చరిక**

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):


శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బోధన్‌లో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు తాతా మధు నోటిని ఫినాయిల్‌తో శుద్ధి చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభాపతి స్థానంలో ఉన్న దళిత నాయకుడిపై అనుచితంగా మాట్లాడటం బీఆర్ఎస్ నేతల అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన బీఆర్ఎస్ అగ్రనేతలు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు యాగ్నేశ్, రంజిత్, ప్రకాశ్, ఎస్సీ సెల్ విట్టల్, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తొలి భూపోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

నైజాం భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి భూపోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ కొనియాడారు. గురువారంబోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. విసునూరు రామచంద్రారెడ్డి గూండాలు పంటను దౌర్జన్యంగా తీసుకెళ్తుంటే తెగించి పోరాడిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి కలకాలం నిలిచిపోతుందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో బోధన్ పట్టణంలో ఐలమ్మ స్మారక స్థూపాన్ని కూడా ఏర్పాటు చేయలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్థూపం నిర్మించాలని డిమాండ్ చేశారు. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి స్పందిస్తూ.. స్థూపం నిర్మాణానికి మున్సిపాలిటీలో తీర్మానం చేశామని, స్థలం కేటాయించడంతో పాటు విరాళాలు కూడా సేకరించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి రజక సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లెపూల శంకర్, సంగ్రామ్, రవి, నాయకులు నక్క లింగారెడ్డి, పడాల శంకర్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







ఆత్మహత్యలపై మన దృక్పథాన్ని మార్చుకుందాం: డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ



- **గౌతమ్‌నగర్ యూ.పీ.హెచ్.సీ లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ ర్యాలీ, సదస్సు**
- **తెలంగాణ 'టెలి-మానస్' కరపత్రాల ఆవిష్కరణ**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

మానసిక సమస్యలతో బాధపడేవారిని నిందించకుండా, వారి బాధను సానుభూతితో విని ఓదార్చడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలిపారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని గౌతమ్‌నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి టెలిమానస్ కరపత్రాలను ఆవిష్కరించి, ఆత్మహత్యల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ... ఆత్మహత్యలపై మన దృక్పథాన్ని మార్చుకుందాం అనే థీమ్‌తో ఈ ఏడాది సమాజంలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజతో కలిసి ఆమె మాట్లాడుతూ... గర్భిణుల మానసిక ఆరోగ్యం, పిల్లల్లో పెరుగుతున్న సోషల్ మీడియా వినియోగంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఒత్తిడి లేదా నిరాశతో ఉన్నవారు 24/7 అందుబాటులో ఉండే టెలిమానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సికిందర్ నాయక్, పీఓ ఎన్‌సీడీ డాక్టర్ వెంకన్న, వైద్యులు కావ్య, మైత్రి, భార్గవి, ఎన్‌సీడీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



బోధన్‌లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలపై డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

బోధన్ పట్టణంలోని పలు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రాజశ్రీ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కృష్ణ స్కానింగ్ సెంటర్, న్యూ లైఫ్, శ్రీ లక్ష్మి మెటర్నిటీ హాస్పిటల్ తదితర కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కానింగ్‌కు వచ్చిన గర్భిణీల వివరాలు, వారిని రిఫర్ చేసిన వైద్యుల వివరాలు, స్కానింగ్ నిర్వహించడానికి గల కారణాలతో పాటు రికార్డులు, రిజిస్టర్లు మరియు 'ఫామ్ఎఫ్' నమోదు ప్రక్రియను అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ.. జిల్లాలో లింగ నిష్పత్తి ఆందోళనకరంగా ఉన్న నేపథ్యంలో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పీసీపీఎన్‌డీటీ చట్టం 1994 నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం, ఆ వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించడం లేదా తెలియజేయడం చట్టప్రకారం తీవ్ర నేరమని హెచ్చరించారు. ఫామ్ఎఫ్‌లో గర్భిణీల చిరునామా, గతంలో జన్మించిన పిల్లల వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అర్హత కలిగిన వైద్యుల సరైన రిఫరల్ పత్రాలు ఉంటేనే స్కానింగ్ చేయాలని సూచించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలపై సంబంధిత కేంద్రాలకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విద్య, సీఈఏ, పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రామ్ అధికారులతో తదితరులు పాల్గొన్నారు.




డ్రగ్స్ మాఫియాపై పోలీస్‌ల ఉక్కుపాదం

- **-రూ.3.02 కోట్ల ఆస్తులు జప్తు!**
- **- ఆల్ప్రాజోలం అక్రమ రవాణా నెట్‌వర్క్ ఛేదన**
- **-రాజస్థాన్ నుంచి తెలుగు రాష్ట్రాలకు స్మగ్లింగ్**
- **-నాలుగు జిల్లాల్లో ఆస్తులు అటాచ్‌మెంట్**
- **- నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య వెల్లడి**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):


ఆల్ప్రాజోలం వంటి ప్రమాదకర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర డ్రగ్ నెట్‌వర్క్‌పై నిజామాబాద్ జిల్లా పోలీసులు గట్టి దెబ్బ కొట్టారు. డ్రగ్స్ వ్యాపారం ద్వారా నిందితులు అక్రమంగా కూడబెట్టిన రూ. 3.02 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను జప్తు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజామాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఈగల్ టీమ్ దర్యాప్తులో రాజస్థాన్ నుండి మహారాష్ట్ర మీదుగా నిజామాబాద్, నిర్మల్ ప్రాంతాలకు ఆల్ప్రాజోలం స్మగ్లింగ్ జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి 1.087 కిలోల ఆల్ప్రాజోలం, రెండు కార్లు, రూ. 3.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంధం శ్రీనివాస్ గౌడ్ (A1), బొట్ల కాటమయ్య గౌడ్ (A2) లు అక్రమ సంపాదనతో కొనుగోలు చేసిన 4.20 ఎకరాల వ్యవసాయ భూమి, 667 చ. గజాల ఖాళీ స్థలాలు, వాహనాలు, బ్యాంక్ డిపాజిట్లను చెన్నైలోని 'కాంపెటెంట్ అథారిటీ' ద్వారా ఎన్డీపీఎస్ యాక్ట్ సెక్షన్ 68ఎఫ్(2) కింద అటాచ్ చేసినట్లు సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సమాచారం ఉంటే డయల్ 112 కు తెలియజేయాలని సీపీ కోరారు.



అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

సాలూర మండలం తగ్గేల్లి గ్రామం నుంచి వేబిల్లులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం తగ్గేల్లి గ్రామస్థులతో కలిసి బోధన్ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తహసీల్దార్‌కు ముందే విన్నవించినా అక్రమ రవాణా ఆగడం లేదని, యంత్రాల ద్వారా ఇసుకను తోడేస్తుండటంతో కూలీలకు పనిలేకుండా పోతోందన్నారు. అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. తక్షణమే స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల, వార్డు మెంబర్ దేవయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నేడు నిజామాబాద్ పులాంగ్ చౌరస్తాలో "బీసీల ధర్మ పోరాట దీక్ష"

- **శాస్త్రీయ పద్ధతిలో బీసీ కులగణన చేపట్టాలి: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపడతామని ప్రకటించి, ఆచరణలో తీవ్ర అన్యాయం చేస్తోందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆరోపించారు. బీసీలను వంచిస్తున్న కేంద్ర వైఖరిని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈనెల 11న ఉదయం 10:30 గంటలకు నిజామాబాద్‌లోని పులాంగ్ చౌరస్తాగల అంబేద్కర్ విగ్రహం వద్ద "బీసీల ధర్మ పోరాట దీక్ష" నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శాస్త్రీయ పద్ధతి పాటించకుండా, ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా, బీసీ కాలమ్ మరియు ప్రత్యేక కోడ్ కేటాయించకుండా జనగణన పూర్తి చేయడం బీసీలను మోసం చేయడమేనన్నారు. బీసీ హక్కుల సాధనకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ ఈ దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, కొయ్యాడ శంకర్, శ్రీలత, చంద్రకాంత్, సాయి బసవ, రేఖ, దేశాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




ఘనంగా పొలాల పండుగ

- **ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు.. గ్రామాల్లో సందడి**

డిడి 9 వార్త గుడిహత్నూర్, సెప్టెంబర్ 11:

మండలంలోని పలు గ్రామాల్లో పొలాల అమావాస్య పండుగను రైతులు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పనుల్లో ఏడాది పొడవునా రైతులకు అండగా నిలిచే ఎద్దులకు కృతజ్ఞతగా ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. తెలంగాణలో పొలాల అమావాస్యను కాడెద్దుల పండుగ, ఎడ్ల పండుగ, పొలాల పండుగగా కూడా పిలుస్తారు.
పండుగ సందర్భంగా రైతులు ఉదయాన్నే ఎద్దులకు స్నానాలు చేయించి, కొమ్ములకు రంగులు వేసి, పూలదండలు, గజ్జెలు, రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేశారు. అనంతరం ఎద్దులకు పసుపు, కుంకుమలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అలంకరించిన ఎద్దులను ఆలయాల వద్దకు తీసుకెళ్లి ప్రదక్షిణలు చేయించారు అనంతరం నైవేద్యాలు తినిపించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని



అంకాపూర్‌లో మోడల్ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలి

- **శాసనసభలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి విజ్ఞప్తి**
- **పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం: మంత్రి తుమ్మల**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆదర్శ గ్రామం అంకాపూర్‌లో రైతులు, వినియోగదారుల సౌకర్యార్థం అన్ని ఆధునిక వసతులతో కూడిన 'మోడల్ కూరగాయల మార్కెట్'ను ఏర్పాటు చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నల సమయంలో హార్టికల్చర్ అంశంపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంకాపూర్ గ్రామం దేశంలోనే విశిష్ట గుర్తింపు పొందిన ఆదర్శ గ్రామమని తెలిపారు. ఇక్కడి నుంచి నిత్యం హైదరాబాద్, బెంగళూరు వంటి మహా నగరాలకు కొత్తిమీర, పచ్చిమిర్చి వంటి వాణిజ్య పంటలు ఎగుమతి అవుతాయని, ఏడాదంతా మొక్కజొన్న అమ్మకాలు సాగుతుంటాయని వివరించారు. రోజూ వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఉదయం రెండు గంటల నుంచే రైతులు కూరగాయల విక్రయాల కోసం వేచి చూస్తుంటారని శాసనసభ దృష్టికి తెచ్చారు.

చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే రైతులకు విశ్రాంతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద అంకాపూర్‌ను ఎంపిక చేసి మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మించాలని కోరారు. స్థానిక అభివృద్ధి కమిటీకి సబ్సిడీపై కోల్డ్ స్టోరేజ్ సదుపాయం కల్పిస్తే స్థానిక రైతులతో పాటు చుట్టుపక్కల వారికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి రైతులు, అధికారులు అంకాపూర్ గ్రామాన్ని సందర్శిస్తుంటారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి కోరిన విజ్ఞప్తిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ... అంకాపూర్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు, ఎగుమతుల వివరాలన్నింటినీ పరిశీలించి, మోడల్ మార్కెట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు.









కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- **కందకుర్తి, యంచ వద్ద పుష్కర ఘాట్లకు శంకుస్థాపన**
- **రూ.18 పైగా కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ**
- **ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్‌రెడ్డి వెల్లడి**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

రాబోయే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జూన్, జులై మాసాల్లో జరిగే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. గురువారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి రెంజల్ మండలం కందకుర్తి, నవీపేట మండలం యంచ పుష్కర ఘాట్ల వద్ద పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... త్రివేణి సంగమ క్షేత్రమైన కందకుర్తి వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రూ.6.05 కోట్లతో పుష్కర ఘాట్, పంచాయతీరాజ్ శాఖ రూ.3.90 కోట్లతో రోడ్లు, దేవాదాయ శాఖ రూ.5 కోట్లతో చేపడుతున్న ఆలయాభివృద్ధి పనులకు భూమిపూజ చేశామన్నారు. ఒక్క కందకుర్తి క్షేత్రానికే వివిధ శాఖల ద్వారా సుమారు రూ.30 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే యంచ వద్ద రూ.2.15 కోట్లతో పుష్కర ఘాట్, రూ.70 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, విద్యుత్తు మరియు దుస్తులు మార్చుకునే గదుల సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా

గోదావరి పుష్కర పనులను నిర్ణీత గడువులోగా, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ విజయకుమారి, తహసీల్దార్లు శ్రవణ్, వెంకటరమణ, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



కైలాష్ టేకిడి లో ఘనంగా పొలాల పండగ

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 10: (డిడి 9వార్త న్యూస్):

బోథ్ లోని స్థానిక హనుమాన్ మందిరం చుట్టూ బసవన్నలను ఊరేగిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే బూత్ మండలంలోని కైలాస్ టేకిడి లో పోలాల అమావాస్య జరుపుకున్నారు
శ్రీ పరం పూజ్య జాగృత్ సంత్ శ్రీ లింబాజీ మహారాజ్ గారి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి బస్వన్నలను అలంకరించుకొని తెచ్చిన బస్వన్నలకు స్వాగతించి వాటితో మందిర ప్రదక్షణలూ చేసి ప్రత్యేక పూజలు చేసి శ్రీమతి శోభబాయితో కలిసి హారతి ఇచ్చి నైవేద్యాలూ తినిపించి బసవన్నలకు మనసారా మొక్కి తలంభ్రలూ వేసి హరహర మహదేవ్ అంటూ భక్తుల ఆనందోచ్చాలమధ్య మొక్కులూ చెల్లించుకున్నారు

పంటల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి : ఎంపీవో శ్వేత

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

సాలూర మండలంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను గురువారం మండల వ్యవసాయ అధికారి శ్వేత క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పొలాలను ప్రత్యక్షంగా సందర్శించి పంట రకం, దశ, విత్తిన తేదీ వివరాలను నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండలంలోని 12 రెవెన్యూ గ్రామాలకు 12 మంది వాలంటీర్లను నియమించి సర్వే చేపడుతున్నారని పేర్కొన్నారు. రైతుల సహకారంతో క్షేత్రస్థాయిలో వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వేను త్వరగా పూర్తిచేయాలని వాలంటీర్లను ఆదేశించారు. సర్వే పూర్తయితే సాగు విస్తీర్ణంపై స్పష్టత వచ్చి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళిక సులభమవుతుందని పేర్కొన్నారు. రైతులు తమ పంట వివరాలను తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు.



సాగునీటిని వృథా చేస్తే కఠిన చర్యలు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

- **చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యం**
- **పంటల కాపాడుకునేందుకు రెండు తడులు సాగునీరు పంపిణీ**
- **జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి సమీక్షా సమావేశం**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలని, ఎక్కడా చుక్క నీరు కూడా వృథా కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గాయని, తాగునీటి అవసరాలతో పాటు పంటలను కాపాడేందుకు రెండు తడుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ కాలువల ద్వారా చివరి ఆయకట్టు రైతులకు నీరు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. నీటి వృథాతో పంటలు ఎండిపోతే సంబంధిత అధికారులదే బాధ్యతని హెచ్చరించారు. అవసరమైన చోట కాలువలు, తూముల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, వాటికి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. అలాగే ధాన్యం సేకరణ కోసం గోడౌన్‌లలో ఉన్న బియ్యాన్ని త్వరగా ఖాళీ చేయించాలని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీఆర్వో గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్. డీ.వో సాయన్న తదితరులు పాల్గొన్నారు.



పంటకు గిట్టుబాటు ధరే లక్ష్యం.. ఎఫ్పివోలో చేరండి

- **రైతులకు పిలుపు పీఏసీఎస్ కార్యదర్శి శ్రీనివాస్**

బాన్సువాడ, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్పివో)లో సభ్యులుగా చేరి అందుబాటులో ఉన్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా బరంగేడ్డి సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సూచించారు.రైతులు సంఘటితంగా ఉంటే విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్‌లను తక్కువ ధరలకు పొందడంతో పాటు పంటలను సమష్టిగా మార్కెటింగ్ చేసి మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.
అలాగే ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతిక సలహాలు, శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.రైతులంతా రెండువేలు రుసుము చెల్లించి ఎఫ్పివోలో చేరి సంఘటిత శక్తితో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, ఉప సర్పంచ్ ప్రవీణ్ దేశముఖ్, సొసైటీ డైరెక్టర్ రేంజర్ల అంజయ్య, రైతులు గోండ్ల శ్రీనివాస్, దేవానంద్ దేశముఖ్, పసుపుల రమేష్, పులికంటి హన్మంతు, గాజుల గణేష్, దమ్ముని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్ర

- **రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ తెరిచి పరిశీలన**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్‌లో ఉన్న ఈవీఎం భద్రతా గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం అదనపు కలెక్టర్ వి.భుజంగరావుతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను తెరిచారు. అనంతరం ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్లు మరియు ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ... గోడౌన్ ఆవరణలో సీసీ కెమెరాల నిఘా నిరంతరం కొనసాగాలని, అవి ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని ఆదేశించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పూర్తి భద్రతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ బాలరాజ్, సిబ్బంది సాత్విక్, విజయేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



రుణ లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- **రూ.19,943 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక**
- **బ్యాంకింగ్ పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన బ్యాంకింగ్ రుణ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులను ఆదేశించారు. గురువారం నిజామాబాద్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కొలుగురి రాజు అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల డిసిసి / డిఎల్‌ఆర్సి' త్రైమాసిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (202627) గాను జిల్లా వ్యాప్తంగా రూ.19,943 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను నిర్దేశించగా, జూన్ ఆఖరు నాటికి రూ.6,137 కోట్లు (30.77 శాతం) రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అందులో ప్రాధాన్య రంగానికి కేటాయించిన రూ.13,970.04 కోట్ల లక్ష్యానికి గాను రూ.4,396.27 కోట్లు (31.47 శాతం) సాధించినట్లు వెల్లడించారు. రైతులకు సకాలంలో పంట రుణాలు అందించడంతో పాటు విద్యా రుణాలు, ఆర్థిక అక్షరాస్యత పెంపుపై బ్యాంకర్లు దృష్టి సారించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పిఎమ్ విశ్వకర్మ, పిఎమ్ స్వనిధి, ముద్రా, పిఎమ్ఈజిపి, పిఎమ్ఎఫ్ఎమ్ఈ పథకాలను అర్హులైన వారికి వేగవంతంగా వర్తింపజేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల రుణాలు, ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, డిఆర్‌డిఎ పిడి సాయన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీదేవి, డిఐసి జనరల్ మేనేజర్ సంగీత, ఆర్‌బిఐ ఎల్‌డిఓ రాములు, వివిధ జిల్లాల అధికారులు, లీడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



పొచ్చర గ్రామం లో ఘనంగా పొలాల పండుగ.

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 10: (డిడి9 వార్త న్యూస్)

పొలాల అమావాస్య సందర్భంగా పొచ్చర గ్రామంలో రైతులు డప్పు వాయిద్యాలతో బస వన్నలను ఊరేగించారు. రైతులందరు తమకు వ్యవసాయం లో తోడుగా ఉంటున్నబసవన్నలకు నైవేద్యం సమర్పించి గ్రామ పుర వీధులలో ఊరేగించారు.





బోథ్ లో ఘనంగా పొలాల పండగ

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 10: (డిడి 9 వార్త న్యూస్):

బసవన్నలను అలంకరించుకొని తెచ్చిన బస్వన్నలకు స్వాగతీంచి వాటితో హనుమాన్ మందిర ప్రధాక్షణలూ చేసి ప్రత్యేక పూజలు చేసి. శోభబాయితో కలిసి హారతి ఇచ్చి నైవేద్యలూ తినిపించి బసవన్నలకు మనసారా మొక్కి తలంభ్రలూ వేసి హరహర మహదేవ్ అంటూ రైతులు ఆనందోచ్చాలమధ్య మొక్కులూ చెల్లించుకున్నారు

బరంగేడ్గిలో చాకలి ఐలమ్మ వర్ధంతి

బాన్సువాడ, సెప్టెంబర్ 10(డిడి9 వార్త):

కామారెడ్డి జిల్లా బరంగేడ్గి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.కార్యక్రమంలో సర్పంచ్ రేంజర్ల అనిల్ కుమార్, ఉపసర్పంచ్ ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, గోండ్ల శ్రీనివాస్, పసుపుల రమేష్, కారోబారి పర్వయ్య, బోయి లాలయ్య, మేత్రి నాగగొండ, వడ్ల నాగయ్య, చాకలి కమ్యూనిటీ సభ్యులు నాగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పొలాల అమావాస్య పండుగ

- **అంగరంగ వైభవంగా అలంకరించి బసవన్నలను ఊరేగించిన సోనాల రైతులు**

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 10: (డిడి 9 వార్త న్యూస్):

ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని స్థానిక రైతులు తమకు ఎల్లవేళలా వ్యవసాయ క్షేత్రంలో తమతో పాటు వ్యవసాయంలో తోడుగా ఉంటూ సహాయంగా నిలిచిన బసవన్నలను అందంగా అలంకరించి మండలంలోని వీదిల గుండా ఊరేగించి హనుమాన్ మందిరం చుట్టూ తిరుగుతూ పోచమ్మ మందిరం చుట్టూ తిరుగుతూ రైతులు ఆనందోత్సాహంతో డప్పులతో నృత్యం చేస్తూ ఊరేగించారు ఇందులో రైతులు గ్రామస్తులు నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని పొలాల అమావాస్యను విజయవంతం చేశారు



చెరువు కట్టలపై ఈత మొక్కలు.. వన మహోత్సవానికి ఊపిరి

బాన్సువాడ, సెప్టెంబర్ 10(డిడి9 వార్త):

వన మహోత్సవంలో భాగంగా కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని చెరువు కట్టలపై గురువారం ఈత మొక్కలను ఎక్సైజ్ సీఐ లావణ్య సంధ్య నాటారు.అనంతరం సీఐ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.చెరువు కట్టల వెంట ఈత మొక్కలను నాటడం వల్ల భవిష్యత్‌లో పచ్చదనం పెరగడంతో పాటు స్థానికంగా గౌడ వృత్తికి కూడా ఈ మొక్కలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల బారిన పడకుండా రక్షణ కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ లావణ్య సంధ్య, హెడ్ కానిస్టేబుల్ సిద్దయ్య, కానిస్టేబుళ్లు రూపేష్, మమత, వెంకటరెడ్డితో పాటు బీర్కూర్ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అధికారులు, గౌడ సంఘం సభ్యులు కలిసి ఈత మొక్కలను నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








చందూర్ ఆయకట్టుకు జలకళ.. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభానికి సన్నాహాలు

- **సాగునీటితో రైతుల ఆదాయం పెరుగుతుంది: పోచారం భాస్కర్‌రెడ్డి**

బాన్సువాడ, సెప్టెంబర్ 10(డిడి9 వార్త):

చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు చందూర్ మండల కేంద్రంలో లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను ప్రారంభించి ఆయకట్టు పొలాలకు సాగునీటిని విడుదల చేయనున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నారు.ఈ నేపథ్యంలో గురువారం మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి చందూర్, ఉమ్మడి వర్ని మండల నాయకులతో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ మోటారు పంపులు, సాగునీటి విడుదలకు సంబంధించిన ఏర్పాట్లు, సభా స్థలాన్ని పరిశీలించారు.కార్యక్రమానికి వచ్చే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక నాయకులకు సూచించారు.చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడంతో పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు దిగుబడులు, రైతుల ఆదాయం పెరిగేందుకు దోహదపడుతుందని పోచారం భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో చందూర్, ఉమ్మడి వర్ని మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





గుర్తింపే గురువుకు నిజమైన గౌరవం


- **బోధన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో ఆచార్యదేవోభవ సంబరాలు**


బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డిడి9 వార్త):

అజ్ఞానమనే చీకట్లను తుడిచిపెట్టి, సమాజ వికాసానికి పునాదులు వేసే ఆచార్యులకు బోధన్‌లో అపూర్వ గౌరవం దక్కింది. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, బోధన్ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో స్థానిక ఇందూరు హైస్కూల్ ప్రాంగణంలో 'ఆచార్యదేవోభవ2026' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరుకావడంతో పాఠశాల ప్రాంగణమంతా విద్యాపండగను తలపించింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి పార్మి అశోక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఏ ఉన్నతమైన ఉద్యోగానికైనా, వ్యాపారానికైనా పునాది వేసేది ఒక్క ఉపాధ్యాయుడేనని కొనియాడారు. ఎంతటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా తరగతి గదిలో మార్గదర్శనం చేసే గురువు స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను పెంపొందించడంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు వహిస్తున్న పాత్ర ఎంతో ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

అనంతరం బోధన్ డివిజన్ పరిధిలోని ట్రస్మా అనుబంధంగా ఉన్న సుమారు 25 పాఠశాలల నుంచి సేవానిరతి, అంకితభావం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వేదికపై ఘనంగా సత్కరించారు. డీఈవో పార్మి అశోక్, బోధన్ ఎంఈవో ఏ.నాగయ్య, సాలూర ఎంఈవో రాజీ మంజూషల చేతుల మీదుగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి గౌరవించారు. సన్మానం పొందిన ఉపాధ్యాయుల ఆనందబాష్పాలు, వేదిక ముందు ఉన్న సహచర ఉపాధ్యాయుల కరతాళ ధ్వనులతో ఇందూరు స్కూల్ ప్రాంగణం మార్మోగింది.

విశిష్ట అతిథులుగా విచ్చేసిన బోధన్ మండల విద్యాశాఖ అధికారి ఏ.నాగయ్య, సాలూర మండల విద్యాశాఖ అధికారిణి రాజీ మంజూషలు మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంలో ప్రైవేట్ ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల శ్రమను గుర్తించి ప్రతి ఏటా ఇలా గౌరవించుకోవడం వల్ల వారిలో మరింత బాధ్యత, ఉత్సాహం పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఈ ఆచార్యదేవోభవ2026 కార్యక్రమాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిశోర్, గౌరవ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, అధ్యక్షులు ముస్త్యాల హరికృష్ణ, సెక్రెటరీ మంతె సురేష్, కోశాధికారి కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు మిద్దెల రాజు, డివిజన్ సెక్రెటరీ అనిల్ కుమార్, డివిజన్ కోశాధికారి సురేష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ముందుండి నడిపించారు. వీరితో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా జయప్రదం చేశారు.









గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

- **ప్రతి ఏడాది లాగానే శాంతిభద్రతలతో నిర్వహించాలి**

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 10: (డిడి 9 వార్త న్యూస్):

సొనాల మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు నాయకులు అందరూ కలిసి తీసుకున్న నిర్ణయం సొనాల గ్రామంలో ఏర్పాటు చేసే వినాయక మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు అందరూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశమై గ్రామంలోని అన్ని గణపతులను ఒకే రోజు(12రోజులకు)నిమర్జనం చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. సొనాలను ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడం కోసం అందరం ఎల్లప్పుడూ కలిసికట్టుగా ఉంటామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.

పొలాల అమావాస్య సందర్భంగా బసవన్నలకు పూజలు

ఆదిలాబాద్ జిల్లా : (బ్యూరో) సెప్టెంబర్ 10: (డిడి9 వార్త న్యూస్):

ఆదిలాబాద్ : పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన స్టేట్ అబ్జర్వర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం టైలర్స్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో తన బసవన్నలకు సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి, రైతులు, పశుసంపద సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.రైతుల జీవితాల్లో పశుసంపదకు ప్రత్యేక స్థానం. వ్యవసాయ రంగంలో ఎద్దులు, పశువులు రైతులకు ఎంతో కీలకమని శ్రీ రాథోడ్ బాపురావు పేర్కొన్నారు. పొలాల అమావాస్య సందర్భంగా బసవన్నలను పూజించడం ద్వారా వ్యవసాయానికి, పశుసంపదకు ఉన్న అనుబంధాన్ని చాటుకుంటామని తెలిపారు. రైతులు పాడి పంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు, నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉండి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



నాళేశ్వర్ లో డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డిడి9 వార్త):

నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను వ్యవసాయ విస్తరణ అధికారి దుంప విజయ్, గ్రామ సర్పంచ్ ఆర్మూర్ లావణ్య శ్రీనివాస్, బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మండ్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాలంటీర్లు పంట పొలాలను ప్రత్యక్షంగా సందర్శించి సాగు పంట, రకం, విత్తిన తేదీ, పంట దశ తదితర వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నతీరును చూశారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడారు. వివరాలు ఖచ్చితంగా ఉండేలా సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తయితే సాగు విస్తీర్ణంపై స్పష్టత వచ్చి కొనుగోలు ప్రక్రియ సులభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు భూమయ్య, గణేష్, వాలంటీర్ నవీన్ పాల్గొన్నారు.



అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి: సీపీ సాయి చైతన్య

- **అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి: సీపీ సాయి చైతన్య**
- **బోధన్ డివిజన్ పోలీసులతో కమిషనర్ సమీక్ష సమావేశం**
- **గంజాయి, డ్రగ్స్ వ్యాపారులపై 'పీడీ యాక్ట్' నమోదుకు ఆదేశం**

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

జిల్లాలో అక్రమ కార్యకలాపాలు, డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ఉక్కుపాదం మోపాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు. గురువారం బోధన్ సర్కిల్ కార్యాలయంలో బోధన్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పురోగతిపై ఆయన సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాపై నిరంతరం ప్రత్యేక దాడులు నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు తక్షణమే సాయం అందించాలన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. హత్య, చోరీ, మహిళలపై నేరాలు, పేకాట, గుట్కా కేసుల విచారణను వేగవంతం చేయాలని తెలిపారు. రౌడీషీటర్లు, బెయిల్‌పై వచ్చిన పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, రాత్రి పూట పహారా, వాహనాల తనిఖీలను కట్టుదిట్టం చేయాలని సూచించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తూ షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ బృందాలు బస్టాండ్లు, విద్యాలయాలు, జనసంచారం ఉన్న ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని తెలిపారు. రాబోయే పండుగల దృష్ట్యా 24/7 వాహన తనిఖీలు చేపట్టాలని, తనిఖీల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డయల్ 112 అత్యవసర సేవపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ఠాణాల్లో బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సీసీ కెమెరాలను నేరాల నియంత్రణకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీపీ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఏసీపీ గురునాయుడు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆర్. అంజయ్య, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, ఎస్‌ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.





వైభవంగా ఎడ్ల పొలాల అమావాస్య. రంగురంగుల అలంకరణలో బసవన్నలు

ఆదిలాబాద్ జిల్లా. తలమడుగు మండలం (డిడి 9 వార్త)సెప్టెంబర్ 10

తలమడుగు మండలంలోని.పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా పొలాల అమావాస్య పండుగ జరిగింది.

భూమిని తల్లిగా భావించి. పూజించే రైతు. పశువులను కుటుంబ సభ్యులుగా గౌరవించే సంస్కృతి. ప్రకృతిని దేవతగా కొలిచే జీవన విధానం. ఇవే మన పల్లె సంస్కృతికి అసలైన ఆభరణాలు. పంటలు పండించే భూమాతకు. రైతుకు తోడుగా నిలిచే పశువులకు. మన జీవితాన్ని నడిపించే ప్రకృతికి. కృతజ్ఞతలు తెలిపే పవిత్రమైన పండగ పోలాల అమావాస్య. ఏడాది పొడవునా పొలంలో కష్టపడే బసవన్నల రుణం తీర్చుకోవడడం కోసమే ఈ పండుగ అని మన పూర్వీకులమాట.ఆరోజు రైతులు తమ బసవన్నలను తెల్లవారుజామునే వాగులు చెరువుల దగ్గరికి తీసుకువెళ్లి. స్నానం చేయించి కొమ్ములకు రంగులు వేసి. మెడలో గజ్జలు. రంగురంగుల బట్టలు నుదటిపై కుంకుమ బొట్టుతో అందంగా ముస్తుబు చేసి పలు ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం. బసవన్నలను ఇంటికి తీసుకువెళ్లి ప్రత్యేక వంటలతో (బూరెలు) తోనైవేద్యంగా పెట్టి. ప్రత్యేక పూజలు చేసి అంగరంగ వైభవంగా పొలాల పండుగ జరుపుకున్నారు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: డిఆర్‌డిఓ సయ్యన్న

- **ఇందూర్ జిల్లా సమాఖ్య 11వ వార్షికోత్సవం**
- **ఉత్తమ సమాఖ్యలకు పురస్కారాల ప్రదానం**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

మహిళలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని వివిధ వ్యాపారాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సయ్యన్న పిలుపునిచ్చారు. గురువారం నిర్వహించిన ఇందూర్ జిల్లా సమాఖ్య 11వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు సంఘాల్లో చేరని మహిళలను గుర్తించి వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన గ్రామ సంఘాల భవనాలు, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సెర్ప్ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నందిపేట్, జక్రాన్‌పల్లి మండల సమాఖ్యలతో పాటు, 'స్త్రీ నిధి' నిర్వహణలో ప్రతిభ చూపిన డిచ్‌పల్లి, మూగపాల్ మండల సమాఖ్యల ప్రతినిధులను అధికారులు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ, ఏపీమాస్ ప్రతినిధి మురళి, స్త్రీనిధి రీజినల్ మేనేజర్, డీపీఎంలు నీలిమ, సంధ్య, మోహన్, రాజేశ్వర్, కిరణ్, సెర్ప్ పిఇ మురళి, జిల్లా సమాఖ్య పాలకవర్గ సభ్యులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.



బడా భీంగల్‌లో రైతు రిజిస్ట్రేషన్‌పై అవగాహన

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా పొందేందుకు ప్రవేశపెట్టిన 'అగ్రిస్టాక్‌తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ'పై గురువారం బడా భీంగల్‌లో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి స్నేహ పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు తప్పనిసరిగా అగ్రిస్టాక్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ ద్వారా పీఎం కిసాన్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు నేరుగా అందుతాయని వివరించారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబరుతో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులు అగ్రిస్టాక్ ప్రక్రియపై ఉన్న పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

- **బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**
- **వినాయకనగర్‌లో ఘనంగా 41వ వర్ధంతి వేడుకలు**

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్ హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడారు. బీసీలు తిరగబడి ఐక్యంగా పోరాడితే దేన్నైనా సాధించవచ్చనడానికి ఐలమ్మ చరిత్రే నిదర్శనమని పేర్కొన్నారు. నాటి దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను ఎదిరించిన ఐలమ్మ తెగింపును బీసీలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడమే కాకుండా, భూస్వాముల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాల భూమి ప్రజలకు చెందేలా పోరాడిన గొప్ప ధీశాలి ఐలమ్మ అని కొనియాడారు. చివరి శ్వాస వరకు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి శ్రమించిన ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకోవాలని ఆకాంక్షించారు. బీసీలు మేల్కొని రాజకీయ సాధికారత వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరిపే రవీందర్, కొయ్యడ శంకర్, బగ్గలి అజయ్, శ్రీలత, చంద్రకాంత్, రేఖ, దేశాయి గంగాధర్, గూపనపల్లి సురేందర్, శంకర్, సాయిలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్‌పై వ్యాఖ్యలు చేసిన హమర ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

బోధన్, నిజమాబాద్ జిల్లా , సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను ఉద్దేశించి 'నాయకుడు' అనే పుస్తకంలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన హమర ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామానికి చెందిన అంబేడ్కర్ సంఘం నాయకులు గురువారం బోధన్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరు పుస్తకంలో ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగన్‌పల్లి అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఎన్. విశ్వనాథ్, సర్పంచ్ ఎం.వినోద్, నాయకులు బి.కార్తీక్, ఎం.భాస్కర్, ఎస్.వినోద్ కుమార్, సాయికుమార్, టి.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్రూట్ మార్కెట్ వ్యాపారులు సహకరించాలి: సీపీ సాయిచైతన్య

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

బోధన్ ఫ్రూట్ మార్కెట్ ప్రాంతంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వ్యాపారులు పోలీసులకు సహకరించాలని నిజామాబాద్ సీపీ పి.సాయిచైతన్య కోరారు. గురువారం ఆయన ఫ్రూట్ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మార్కెట్ వద్ద సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో వాహనాలను రహదారులకు అడ్డంగా నిలపడం వల్ల ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని గుర్తుచేశారు. వ్యాపారులు రోడ్లను ఆక్రమించకుండా, వాహనాలను నిర్దేశిత క్రమంలోనే నిలుపుకోవాలని సూచించారు. సజావుగా రాకపోకలు సాగేలా పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, ఎస్‌హెచ్‌ఓ వెంకట్‌నారాయణ, ఎస్‌ఐ హబీబ్ పాల్గొన్నారు.



మిల్లర్లను దోషులుగా చూడటం సరికాదు

- **ప్రభుత్వ తీరుపై రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆవేదన**

బోధన్, నిజమాబాద్ జిల్లా , సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

కొందరు మిల్లర్లు చేసిన తప్పులకు జిల్లాలోని మిల్లర్లందరినీ దోషులుగా చూడటం సరికాదని ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. కోటగిరిమండల కేంద్రంలోని రైస్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు, మూడు సీజన్లుగా కస్టమ్ మిల్లింగ్ రైస్ సేకరణలో జరుగుతున్న జాప్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని, తాము కావాలని బకాయిలు పెట్టలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రధాన డిమాండ్లను లేవనెత్తారు. సీఎంఆర్ బకాయిలపై 25 శాతం జరిమానాతో పాటు 12 శాతం వడ్డీ విధించడం మిల్లర్లకు తీవ్ర భారంగా మారిందన్నారు. ఇప్పటికే రైస్ ఇండస్ట్రీ నష్టాల్లో ఉందని, ప్రభుత్వ వేధింపుల ధోరణి స్వస్తి పలకాలన్నారు. తడిసిన, రంగు మారిన ధాన్యం కేటాయించడం వల్ల నిర్దేశిత శాతం సీఎంఆర్ బియ్యం రావడం లేదని, నాణ్యమైన ధాన్యాన్నే కేటాయించాలని కోరారు. విజిలెన్స్ తనిఖీల పేరుతో అర్ధరాత్రి వేళల్లో దాడులు చేస్తూ, క్రిమినల్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వానికి ఏడు రోజుల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా చెల్లించామని, మిగిలిన బకాయిల చెల్లింపునకు మరింత గడువు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వానికి తమను భాగస్వాములుగా చూడాలే తప్ప వ్యాపారులుగా చూడవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోటగిరి, వర్ని, పోతంగల్, చందూర్, మోస్రా మండలాల రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిరాజ్, ప్రధాన కార్యదర్శి నిశాంత్ సేట్, కోశాధికారి అన్సర్, కార్యవర్గ సభ్యులు సోహెల్, నిసార్, శ్రీనివాసరెడ్డి, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా జరగాలి: ఆర్మూర్ ఏసీపీ

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):


గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న శోభాయాత్రను అత్యంత ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆర్మూర్ ఏసీపీ జే. వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు గురువారం భీంగల్‌లోని సహస్ర ఫంక్షన్ హాల్‌లో భీంగల్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, వేల్పూర్ మండలాల వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, డీజే నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..శోభాయాత్ర సమయంలో యువత సంయమనం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజేలు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తి, సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా వేడుకలు నిర్వహించుకోవాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సైలు సతీష్, సంజీవ్, రాజేశ్వర్, రాము, శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోధిరే నాగమణి స్వామి, తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గజానందు, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పతాని కృష్ణ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నాళేశ్వర్‌లో వైభవంగా ఎడ్ల పొలాల అమావాస్య

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10(డీడీ9 వార్త):

నవీపేట్ మండలంలోని నాళేశ్వర్‌లో గురువారం ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలను రైతులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వ్యవసాయంలో తమకు అండగా నిలిచే మూగజీవ పశు సంపదను గౌరవిస్తూ తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ఉదయాన్నే ఎడ్లను రంగురంగుల వస్త్రాలు, రంగుల కుచ్చులు, పూలమాలలతో అందంగా అలంకరించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో పాడి పశువులు, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రైతు జీవితంలో ఎద్దుల పాత్ర అత్యంత కీలకమని పలువురు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మండ్లు, సర్పంచ్ ఆర్మూర్ లావణ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, రైతులు లక్ష్మణ్, నవీన్, సంజీవ్, గణేష్, లింగారెడ్డి, భూమయ్య, సురేష్, రాజు, శ్రీనివాస్, కిషన్, కృష్ణ, ఉదయ్, అజయ్, హరీష్, పిరాజీ తదితరులు పాల్గొన్నారు.






అక్రిడిటెడ్ కార్డుల మంజూరులో 'చీకటి దందా'..!

- **అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తే ఊరుకోం**
- **33 జిల్లాల్లో లేనన్ని కార్డులు భద్రాద్రి కొత్తగూడెంలోనే ఎందుకు..?**
- **750–800 కార్డుల మంజూరుపై లెక్కలు తేల్చాలి**
- **ప్రైవేట్ 'డీవీ నెట్'తో సంబంధమేంటి..? 40 కార్డులు ఎందుకు పెండింగ్..?**
- **అక్రిడిటేషన్‌పై సమగ్ర విచారణ జరిపించాలి: మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ**

మణుగూరు. సెప్టెంబర్ 10(డి డి 9వార్త)





శ్రీ తిరుగు రశీదు ద్వారా
తెలంగాణ ప్రభుత్వము
సమాచార పౌర సంబంధాల శాఖ

క్లర్ హోస్సెన్,
సంబంధాల అధికారి,(పూ.అ.భా)
*త్తగూడెం.

పాల్వంచ దుర్గ,
ఇంటి నెం.8-1-61/బెసి,
బాలాజీ నగర్, మణుగూరు.

లేఖ నెం. 10 /ఏ/2026, తేది.25.08.2026.

షయము:-సమాచార పౌర సంబంధాల శాఖ - జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం - పాల్వంచ దుర్గ గారు సమాచార హక్కుచట్టం ద్వారా కోరిన వివరములు పంపుట - గురించి.

న్దేశం: 1. పాల్వంచ దుర్గ, బాలాజీ నగర్, మణుగూరు దరఖాస్తు తేది.24.08.2026.

000

పై విషయానుసారము సమాచార హక్కుచట్టం ద్వారా మీరు కోరబడిన మీడియా వారికి మంజూరి కా షన్ కార్డు వివరములు మరియు సంబంధిత జి.ఓ కాపీ ఇందువెంట ఆతమర్పి పంపుచున్నము.
ను కొరిన విధంగా కుల ప్రతిపదికన ఎవరికీ కార్డులు కేటాయిచ బడవని, వారికి ఏటు వంటి జీత భత్యవ బడవని తెలిచేయునైది.

Md. Jaffer Hussain
జిల్లా పౌర సంబంధాల అధికారి,
భద్రాద్రి కొత్తగూడెం.

9 : శ్రీయుత జిల్లా రెవిన్యూ అధికారి భద్రాద్రి కొత్తగూడెం గారికి సమాచార నిమిత్తం సమర్పించనైది.



అక్రిడిటెడ్ కార్డుల మంజూరు వ్యవహారంలో పారదర్శకతకు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఐఎన్ఆర్ ప్యానెల్ నుంచి ఆమోదం పొందిన అర్హులైన అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టులకే కార్డులు మంజూరు చేయాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.

తెలంగాణలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 750 నుంచి 800 వరకు అక్రిడిటెడ్ కార్డులు మంజూరయ్యాయన్న ప్రచారంపై జిల్లా అధికారులు పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని ఆమె కోరారు. ఇంత భారీ సంఖ్యలో కార్డులు మంజూరు చేయడానికి అనుసరించిన నిబంధనలు, కమిటీ నిర్ణయాలు, అర్హతల పరిశీలనపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన దుర్గ.. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడిటెడ్ కార్డుల కోసం ఎదురుచూస్తుండగా, అనర్హులకు కార్డులు మంజూరయ్యాయన్న ఆరోపణలు రావడం ఆందోళనకరమన్నారు.

'డీవీ నెట్'తో సంబంధమేంటి...?

కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలోని రైతు మార్కెట్ ప్రాంతంలో ఉన్న డీవీ నెట్ సంస్థకు సంబంధించిన వ్యవహారంపై కూడా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని దుర్గ పేర్కొన్నారు. సుమారు 40 అక్రిడిటెడ్ కార్డుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచారన్న ఆరోపణలు ఉన్నాయని, పత్రికల సర్క్యులేషన్ కాపీలు, ఆన్‌లైన్ వివరాలను సేకరించి రెండుసార్లు సమర్పించినప్పటికీ కార్డులు ఎందుకు మంజూరు కాలేదో అధికారులు స్పష్టం చేయాలని అన్నారు.

అంతేకాకుండా డీవీ నెట్ వద్దకు వెళ్లి వివరాలు అడిగిన వర్కింగ్ జర్నలిస్టులకు "రూ.30 వేల బిల్లుకు రూ.10 వేలు మాత్రమే ఇచ్చాను" అంటూ దురుసుగా సమాధానాలు ఇస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని ఆమె తెలిపారు.

"పౌర సంబంధాల శాఖకు చెందిన అక్రిడిటేషన్ ప్రక్రియలో ఒక ప్రైవేట్ డీవీ నెట్ సంస్థ పాత్ర ఏమిటి..? దానికి ప్రభుత్వం ఏదైనా అధికారిక బాధ్యత అప్పగించిందా..? అప్పగించి ఉంటే ఆ ఉత్తర్వులు ఎక్కడ ఉన్నాయి..?" అని వర్కింగ్ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారని దుర్గ పేర్కొన్నారు.

ప్రైవేట్ సంస్థ ద్వారా పత్రాల పరిశీలన జరుగుతున్నట్లయితే దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, అనుమతులు, బాధ్యతలు, బిల్లులు, చెల్లింపుల వివరాలను బహిర్గతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

'కార్డులు అమ్ముతున్నారన్న ప్రచారం'పై విచారణ ఎప్పుడు...?

అక్రిడిటెడ్ కార్డులు అక్రమంగా విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో దీనిపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని దుర్గ కోరారు.

ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. నిజం కాకపోతే ఆధారాలతో ఖండించాలి అని స్పష్టం చేశారు.

కార్డుల మంజూరులో ఒక్క రూపాయి కూడా అక్రమ లావాదేవీలకు తావులేకుండా మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆమె అన్నారు.

అటెండెన్స్ లేని పత్రికలకు కార్డులు ఎలా...?

డీపీఆర్ఓ కార్యాలయంలో క్రమం తప్పకుండా అటెండెన్స్ నమోదు కాని పత్రికలకు అక్రిడిటెడ్ కార్డులు ఎలా మంజూరు చేశారో అధికారులు సమాధానం చెప్పాలని దుర్గ డిమాండ్ చేశారు.

"ఎవరికి కార్డు ఇచ్చారు..? ఏ పత్రికకు ఇచ్చారు..? ఆ పత్రికకు అర్హత ఉందా..? కార్యాలయంలో అటెండెన్స్ ఉందా..? సర్క్యులేషన్ ఎంత..? నిబంధనల ప్రకారం ప్రచురణ జరుగుతోందా..?" అనే అంశాలపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలని కోరారు.

"ఏ విషయం అడిగినా రెండో కమిటీ కూర్చుంది.. తీర్మానం అయింది.. అంటూ సమాధానాలు చెప్పడం సరైన విధానం కాదు. ఆ కమిటీలో ఎవరు ఉన్నారు..? ఏ నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకున్నారు..? ఎవరెవరికి కార్డులు మంజూరు చేశారు..? మొత్తం జాబితాను బహిర్గతం చేయాలి" అని ఆమె అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కార్డులా...?

ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తి కుటుంబ సభ్యులకు అక్రిడిటెడ్ జర్నలిస్ట్ కార్డు మంజూరైందన్న ఆరోపణలపై కూడా విచారణ జరపాలని దుర్గ కోరారు.

అదేవిధంగా బార్ షాపుల్లో పనిచేసేవారు, ఆటో డ్రైవర్లు, సెల్‌ఫోన్ రిపేర్ చేసేవారు తదితరులకు అక్రిడిటెడ్ కార్డులు మంజూరయ్యాయన్న ఆరోపణలు నిజమా కాదా అన్నది అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు.

అర్హతలేని వ్యక్తులకు కార్డులు మంజూరు చేసినట్లు విచారణలో తేలితే వెంటనే వాటిని రద్దు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

"అక్రిడిటెడ్ కార్డు అంటే ఆటబొమ్మ కాదు...!

"అక్రిడిటెడ్ కార్డు అనేది నిజమైన వర్కింగ్ జర్నలిస్టుకు లభించే వృత్తిపరమైన గుర్తింపు. దాని విలువను తగ్గించే విధంగా అక్రమాలు జరిగితే అది ఒక్క జర్నలిస్టుకే కాదు.. మొత్తం జర్నలిస్టు సమాజానికే అవమానం" అని దుర్గ అన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు కార్డులు మంజూరయ్యాయన్న ఆరోపణలు రావడం వెనుక అసలు వ్యవహారం ఏమిటో తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

కలెక్టర్.. కమిషనర్ స్పందించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రిడిటెడ్ కార్డుల మంజూరుపై వస్తున్న ఆరోపణలన్నింటిపై జిల్లా కలెక్టర్ అంకిత్, పౌర సంబంధాల శాఖ కమిషనర్ తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించాలని పాల్వంచ దుర్గ కోరారు.

మంజూరైన కార్డుల మొత్తం సంఖ్య, అర్హతలు, కమిటీ తీర్మానాలు, పత్రికల వివరాలు, అటెండెన్స్, సర్క్యులేషన్, పత్రాల పరిశీలన విధానం, ప్రైవేట్ సంస్థల ప్రమేయం తదితర అంశాలపై పూర్తి నివేదికను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

"అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలి. అక్రిడిటేషన్ వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టకూడదు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో పౌర సంబంధాల శాఖపై పడుతున్న అనుమానాలకు అధికారులు స్వయంగా సమాధానం చెప్పాలి" అని పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.

విబీజీ రాంజీ జాతీయ పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలి.

- **సర్పంచ్ సంఘం సోనాల మండల అధ్యక్షుడు వినోద్ సింగ్ చౌహాన్**

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 10:(డిడి9 వార్త న్యూస్):

సోనాల మండలంలోని పార్డి (కె) గ్రామపంచాయతీలో వీబీజీ రాం జీ వికాసిత్ భారత్ జాతీయ పథకంలో భాగంగా ఈరోజు గ్రామసభ నిర్వహించి ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చౌహాన్ వినోద్ సింగ్ మాట్లాడుతూ 262027 సంవత్సరంలో భాగంగా 318 పనులను గుర్తించమన్నారు. తమకు కావాల్సిన మౌలిక వసతులను గుర్తించి, వాటి పురోగతి కోసం గ్రామ సభలో చర్చించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ అశోక్, కార్యదర్శి అమనిక టెక్నికల్ అసిస్టెంట్ శంకర్, ఎస్ ఏ సుధాల్ సింగ్, గ్రామ సమైక్య అధ్యక్షురాలు సుజాత, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



చింతల్ బోరిలో ఘనంగా గ్రామసభ

- **వి బి జి రామ్ జీ పథకాన్ని వినియోగించుకోవాలి**

అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 10: (డి డి 9 వార్త న్యూస్):

సోనాల మండల పరిధిలోని చింతల్ బోరి గ్రామంలో సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సోనాల ఎంపీడీవో రత్నాకర్ రావు హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక సమస్యలపై గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, గ్రామ అభివృద్ధి ప్రణాళికల గురించి సుదీర్ఘంగా చర్చించారు.



బీఎస్పీలో భారీగా చేరికలు

జనగామ సెప్టెంబర్10 (డిడి 9వార్త) బ్యూరో

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో జనగామ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ యువత భారీగా చేరారు. జిల్లా నాయకులు చిలుముల అర్జున్, జేరిపోతుల మల్లయ్య, శ్యామల స్వామి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పార్టీ కండువాలు కప్పుకున్నారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే బీఎస్పీని బలోపేతం చేయాలని జేరిపోతుల మల్లయ్య అన్నారు. అక్టోబర్ 9న హైదరాబాద్‌లో జరిగే కాన్షీరాం వర్ధంతి సభకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని చిలుముల అర్జున్ పిలుపునిచ్చారు.



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- **టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు.**


మణుగూరు. సెప్టెంబర్ 10(డి డి 9వార్త)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.సామాజిక అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలని అన్నారు.ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, ఆమె త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగ సీతారాములు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు, వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- **రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , తాడ్వాయి మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన నార్లపూర్ సర్పంచ్ తోలెం కృష్ణ**

తాడ్వాయి డిడి 9వార్త

తాడ్వాయి మండలం , నార్లపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడు దరావత్ సురేష్ కి 1,40000/ అక్షరాల ఒక లక్ష నలభై వేల రూపాయల చెక్కును అందించారు

ఈకార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరీల భారతి వెంకన్న , నార్లపూర్ ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి , సీనియర్ నాయకులు థామస్ రెడ్డి , యువ నాయకులు బొమ్మగాని గణేష్ , సమ్మయ్య , తదితర నాయకులు పాల్గొన్నారు



అర్ధరాత్రి బీఆర్ఎస్వీ నేతల అరెస్టు

జనగామ10(డిడి9 వార్త) బ్యూరో


సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించనున్నారనే సమాచారంతో జనగామ జిల్లా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు రావుల తిరుమల్‌రెడ్డిని పోలీసులు అర్ధరాత్రి 2 గంటలకు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయం 6 గంటలకు బీఆర్ఎస్వీ నాయకుడు ఉల్లెంగుల సందీప్‌ను కూడా అరెస్టు చేశారు. విద్యార్థుల నిరసన హక్కును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు అన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో విద్యార్థుల గొంతుకను అణచలేరని, సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.



చాకలి ఐలమ్మకు ఎర్రబెల్లి నివాళి

జనగామ 10(డిడి 9వార్త) బ్యూరో

వీరవనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. మహిళా లోకం ఆమెను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్ ను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు.

మణుగూరు. సెప్టెంబర్ 10 (డి డి 9వార్త)

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, మరియు స్కూల్ బ్యాగ్, షూస్, పుస్తకాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేయడం జరుగుతున్న విషయం విదితమే.అందులో భాగంగా మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి ,మద్దులగూడెం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సుమారు 40 మంది విద్యార్థులకు సమితిసింగారం గ్రామపంచాయతీ కి చెందిన ప్రజాప్రతినిధులు ఉచితంగా స్కూల్ యూనిఫామ్ ను పంపిణీ చేయడం జరుగిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, మంగతాయారు, బిరుదు రాజుల శ్రీదేవి, ఎస్.కె రహీం పాషా, మాదాడి రాజేష్ మరియు స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ళిత సమాజ ఆత్మ గౌరవాన్ని అవమానపరిచినట్టే ఖబర్దార్
బి ఆర్ ఎస్ పార్టీ నాయకులారా జాగ్రత్త

- **దళిత బిడ్డలు అడుగు పెడితే దొర ఘడి మైల పడ్డదా ?**
- **దళితులు ఫాంహౌస్ ను తాకారని పసుపు నీళ్లతో శుద్ధి చేయించిన కేసీఆర్**
- **పసుపు నీటితో శుద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తాడ్వాయి ఏ ఎస్సైకీ పిర్యాదు చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుషోత్తం నారాయణ**

తాడ్వాయి డిడి 9వార్త

మనం ఏ కాలంలో ఉన్నాం అనేది దళిత సామాజికవర్గం గమనించాలిదళితులు అంటే ఇంతా చిన్న చూపా కేసీఆర్ కు , బిఆర్ ఎస్ పార్టీ నాయకులకు దళిత సమాజ ఆత్మగౌరవాన్ని అవమానపరిచినట్టే , ఖబర్దార్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులరా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ మట్టేవాడ తిరుపతి సూచనల మేరకు దళితులు నడిచిన ప్రజా రహదారిని మైలైంది అపవిత్రమైంది అంటూ పసుపు నీటితో శుద్ధి చేసిన కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులపై, అంటరానితనం మరియు కుల వివక్షకు సంబంధించిన చట్టాల కింద FIR నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తాడ్వాయి ఏఎస్సైకీ ఫిర్యాదు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలాల రాంబాబుతో కలిసి పిర్యాదు చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుషోత్తం నారాయణ

ఈసందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుషోత్తం నారాయణ మాట్లాడుతూ 0709 2026న ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ వైపు షెడ్యూల్డ్ కాస్ట్ (దళిత) సమాజానికి చెందిన పలువురు శాంతి యుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం, దళితులు నడిచినట్లు చెప్పబడుతున్న ప్రజా రహదారీ ప్రాంతాన్ని కొంతమంది వ్యక్తులు మైలైంది/అపవిత్రమైంది"అనే భావనతో పసుపు నీటిని చల్లి శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు వీడియోలు, ఫోటోలు మరియు సోషల్ మీడియా పోస్టుల ద్వారా మా దృష్టికి వచ్చింది అని అన్నారు దళితులు నడిచిన ప్రాంతాన్ని అపవిత్రంగా పరిగణించి శుద్ధి చేయడం నిజమైతే, అది కుల వివక్ష మరియు అంటరానితనం ఆచరణను సూచించే తీవ్రమైన చర్యగా పరిగణించబడుతుంది. ఇది దళిత సమాజం ఆత్మగౌరవాన్ని



తీవ్రంగా అవమానపరిచే చర్య. అనీ అన్నారు శుద్ధీకరణ కార్యక్రమంలో పసుపు నీరు చల్లిన వ్యక్తులను గుర్తించాలి , కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రతి వ్యక్తిని గుర్తించి విచారించాలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన, నిర్వహించిన లేదా ప్రోత్సహించిన వ్యక్తులను గుర్తించాలి ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు మరియు సోషల్ మీడియా పోస్టులను ఎలక్ట్రానిక్ ఆధారాలుగా సేకరించి భద్రపరచాలి శుద్ధీకరణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎవరైనా ఆదేశాలు ఇచ్చారా,సహకరించారా లేదా ప్రోత్సహించారా అనే విషయాన్ని కూడా దర్యాప్తు చేయాలనీ అని అన్నారు ఈఘటనకు సంబంధించిన CCTVఫుటేజ్,వీడియోలు,ఫోటోలు,సోషల్ మీడియా పోస్టులు మరియు ఇతర సాక్ష్యాలను వెంటనే సేకరించాలని ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షులైన వ్యక్తుల వాంగ్మూలాలను నమోదు చేయాలి. దళితులు నడిచిన రహదారిని అపవిత్రంగా భావించి శుద్ధి చేసినట్లు వచ్చిన ఆరోపణలు నిజమని దర్యాప్తులో తేలితే, అది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17లోని అంటరానితనం నిషేధానికి విరుద్ధమైన చర్యగా , శుద్ధీకరణ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నప్రతి వ్యక్తిని గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి, నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు నిర్వహించి, దోషులు తేలిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సంపత్ , మండల నాయకులు బండారి చంద్రయ్య , వాసంపల్లి రాంబాబు , తాడ్వాయి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



జనగామదళిత, మైనార్టీ కౌన్సిలర్లకు
చిన్నచూపు ఎందుకు..?

జనగామ సెప్టెంబర్10 (డిడి9) వార్త

జనగామచైర్‌పర్సన్ కడమంచి బాలమణిపై చర్యలు తీసుకోవాలి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐకి దళిత, మైనార్టీ కౌన్సిలర్ల ఫిర్యాదు దళిత, మైనార్టీ కౌన్సిలర్ల పట్ల చైర్‌పర్సన్ కడమంచి బాలమణి అను చితంగా, చులకనగా వ్యవహరిస్తున్నారని పలువురు దళిత, మైనార్టీ కౌన్సిలర్లు ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు వెళ్లిన తమను గౌరవించకుండా మీకు తలకాయ ఉందా? అంటూ అవ మానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు, వివక్షపూరిత వైఖరి ఇదే మొదటి సారి కాదని, గతంలో కూడా పలుమార్లు తమ పట్ల ఇదే తరహాలో చులకనగా వ్యవహరించారని వారు పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్ను కోబడిన ప్రజాప్రతినిధులమైన తమను అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చైర్‌పర్సన్ కడమంచి బాలమణి తమ పట్ల ప్రవర్తించిన తీరుపై దళిత, మైనార్టీ కౌన్సిలర్లు పానుగంటి సువార్త, మంజుల, సాజిత్, పాతిమా సమద్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐకి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చైర్‌పర్సన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. దళిత, మైనార్టీ ప్రజాప్రతినిధులను అవమానించడం, వారి ఆత్మగౌ రవాన్ని దెబ్బతీయడం సహించబోమని కౌన్సిలర్లు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై వెంటనే చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై సీడీఎంఏ కి , తెలంగాణ మహిళా కమిషన్ కి, ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బల్దే సిద్ధిలింగం,మల్లిగారి రాజు, తిప్పరపు విజయ్, ఉల్లెంగుల సందీప్, తిరుమల్ రెడ్డి,గుర్రం నాగరాజు,సలీమ్, గులామ్, ఇరుగు సిద్ధులు,జానీ, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలో
బీపీ నాయక్‌కు కీలక బాధ్యతలు

- **పరిశ్రమల విభాగం,ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యతలు అప్పగింత**

బోనకల్,సెప్టెంబర్ 10,(డిడీ 9 వార్త):



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్‌లో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బీపీ నాయక్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు.ఏఐసీసీ నాయకత్వం ఆయనకు పరిశ్రమల విభాగం బాధ్యతలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యతలను అప్పగించింది.పరిశ్రమల సమస్యలను అధ్యయనం చేసి, వాటిపై పాలసీ సూచనలు అందించే కమిటీ బాధ్యతలను కూడా ఆయనకు కేటాయించినట్లు సమాచారం.

టెక్నాలజీ రంగంలో విశేష అనుభవం

బీపీ నాయక్ భారత జాతీయ కాంగ్రెస్ యువ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఐటీ ఆర్కిటెక్ట్, ఐటీ స్పెషలిస్ట్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుతం ఈ శ్రమ్ ఐటీఎస్ లో సిఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టెక్నాలజీ రంగంలో ఉన్న అనుభవాన్ని వినియోగిస్తూ డిజిటల్ సేవలు,అసంఘటిత కార్మికులకు సాంకేతిక పరిష్కారాలు అందించడంలో కృషి చేస్తున్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో వైరా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం బలమైన పోటీదారుగా బీపీ నాయక్ పేరు వినిపించింది. చివరికి పార్టీ టికెట్ దక్కకపోయినా ప్రజా సమస్యలపై తన పోరాటాన్ని కొనసాగించారు. రైతులు, విద్యార్థుల సమస్యలపై ఉద్యమాల్లో పాల్గొని నాయకత్వం వహించారు.

అలాగే నాయక్ సేవా దళ్,నాయక్ భరోసా వంటి సంస్థలను స్థాపించి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఫిలాన్త్రపిస్ట్‌గా సేవా కార్యక్రమాలు చేపట్టిన అనుభవం కూడా ఆయనకు ఉంది.

ప్రత్యేకతలతో కీలక బాధ్యతలు

బీపీ నాయక్‌కు బలమైన వాక్చాతుర్యం, బహుభాషా పట్టు, గ్రౌండ్ లెవల్‌లో పనిచేసిన అనుభవం ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. గిరిజన, ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల సమస్యలపై అవగాహనతో పాటు టెక్నాలజీ, సామాజిక సేవలను సమన్వయం చేసుకుని పనిచేసే సామర్థ్యం ఆయనకు ఉందని తెలిపారు.

ఈ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని పరిశ్రమల సమస్యలను అధ్యయనం చేసి ఆచరణాత్మకమైన పాలసీ సూచనలు అందించగల నాయకుడిగా బీపీ నాయక్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

కృతజ్ఞతలు తెలిపిన బీపీ నాయక్

ఈ నియామకం సందర్భంగా బీపీ నాయక్ కర్ణాటక, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు, జాతీయ నాయకులకు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నూతి సత్యనారాయణ, పైడిపల్లి కిషోర్ కుమార్, కర్నాటి రామకోటేశ్వరరావుతో పాటు పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీపీ నాయక్‌కు కీలక బాధ్యతలు అప్పగించడంపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, బోనకల్ మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన నాయకుడికి పరిశ్రమల విభాగంలో బాధ్యతలు అప్పగించడం ద్వారా ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ గ్రౌండ్ లెవల్ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమవుతోందని పలువురు అభిప్రాయపడ్డారు.

భద్రాచలంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళ్లర్పిస్తున్న దృశ్యం

- **బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి**

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబరు 19

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మహిళా నాయకులు మాట్లాడుతూ భూస్వాములు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పేదలు, మహిళలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో నేటి మహిళాలోకం తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షకు వ్యతిరేకంగా ధైర్యంగా ముందుకు రావాలని కోరారు. మహిళా సాధికారత, సామాజిక న్యాయం కోసం బీఆర్ ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మహిళా నాయకులు కావూరి సీతా మహాలక్ష్మి, ఎండీ ముంతాజ్, రహిమూన్, మదారి, కణితి రాధా, మీడియం నాగమణి, జ్యోతి, ఏనిక శిరీష, నర్సమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబరు 10

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి గురువారం నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ సేవ మండపంలో స్వామి వారిని అందంగా అలంకరించి ప్రత్యేక వేదికపై ఆసీనులను చేశారు. అనంతరం కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, తలంబ్రాలు,వేద ఆశీర్వచనంను వైదిక బృందం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.



భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా
పోరాడిన వీర వనిత ఐలమ్మ

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబరు 10


భూస్వాములు, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాడిన వీరవనిత చిట్టూరి ఐలమ్మ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. గురువారం భద్రాచలంలోని చందర్రావు భవన్ వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి ఏజే రమేష్, ఎంబీ నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలను సమీకరించి ఐలమ్మ ధైర్యంగా పోరాటం చేశారని తెలిపారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన పోరాట ఫలితంగానే పేదలకు లక్షల ఎకరాల భూమి దక్కిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి నాయకుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండారు శరత్ బాబు, సంతోష్ కుమార్, ఎంవీ ప్రసాద్ రావు, ఎంవీఎస్ నారాయణ, ఐద్వా నాయకురాలు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



యాప్ డ్రైవర్ల ఐడీలు కారణం లేకుండా బ్లాక్ చేయొద్దు


- **యాప్ డ్రైవర్ల ఐడీలు కారణం లేకుండా బ్లాక్ చేయొద్దు**
- **పది రోజుల్లో బ్లాక్ చేసిన ఐడీలు పునరుద్ధరించాలి**

జనగామ సెప్టెంబర్ 10 (డిడి 9 వార్త) బ్యూరో



హైదరాబాద్, యాప్ ఆధారిత డ్రైవర్లు, డెలివరీ రైడర్ల ఐడీలను ఎలాంటి సమాచారం, నోటీసు లేకుండా బ్లాక్ చేయరాదని కార్మిక శాఖ అధికారులు అగ్రిగేటర్ సంస్థలకు సూచించారు. తెలంగాణ యాప్ బేస్డ్ డ్రైవర్స్ ఫోరం ప్రతినిధులతో గురువారం కార్మిక శాఖ కార్యాలయంలో రవాణా, కార్మిక శాఖ అధికారులు, అగ్రిగేటర్ సంస్థల ప్రతినిధుల సంయుక్త సమావేశం నిర్వహించారు.


ఓలా, ఉబర్, రాపిడో డ్రైవర్లు, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, జెప్టో తదితర సంస్థల డెలివరీ రైడర్ల సమస్యలపై చర్చించారు. డ్రైవర్ లేదా రైడర్‌పై ఫిర్యాదు వచ్చినప్పుడు ముందుగా నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని, విచారణలో తప్పు నిర్ధారణైన తర్వాతే ఐడీని బ్లాక్ చేయాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సూచించారు. చిన్నచిన్న కారణాలతో ఇప్పటికే బ్లాక్ చేసిన ఐడీలను పది రోజుల్లోగా పునరుద్ధరించాలని ఆదేశించారు. డ్రైవర్లకు కిలోమీటర్, గంట, నిమిషం ప్రాతిపదికన న్యాయమైన చార్జీలు అమలు చేయాలని, విమానాశ్రయం-నగరం మధ్య ప్రయాణాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫెయిర్ నిర్ణయించాలని ఫోరం ప్రతినిధులు కోరారు. అగ్రిగేటర్ మార్గదర్శకాలను సవరించి డ్రైవర్లు, రైడర్లకు ఏకరీతి ఫెయిర్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఫోరం ప్రతినిధులు షేక్ సలావుద్దీన్, అత్తినమోని నాగేష్ కుమార్, ఇన్నియత్ అలీ బాక్రి, సతీష్ కుమార్, సంతోష్ కుమార్, పొన్నం రాజుగౌడ్, సమద్, సల్మాన్, కర్మా మహేష్, షేక్ సమీ తదితరులు పాల్గొన్నారు.



యూపీఎస్సీ సివిల్స్ 2027కు ఉచిత కోచింగ్

- **ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబర్ 10:



యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష 2027 (ప్రిలిమ్స్ , మెయిన్స్ , పర్సనాలిటీ టెస్ట్)కు సిద్ధమయ్యే తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులను 'ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ స్కీమ్ ' కింద ఎంపిక చేసేందుకు నిర్వహించే అర్హత పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని మానసహిల్స్ లో ఉన్న ఐఎఎస్ స్టడీ సర్కిల్ ఫర్ ఎస్టీలో రెసిడెన్షియల్ విధానంలో ఎనిమిది నెలల పాటు లేదా యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష తేదీ వరకు, ఏది ముందైతే అప్పటి వరకు ఉచిత కోచింగ్ , మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు welfare.sriramsias.com వెబ్ సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుంచి 23వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 27న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ప్రమాణాల ప్రకారం స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు పీహో రాహుల్ వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 1న అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు, అక్టోబర్ 2న ఎంపికైన అభ్యర్థుల తుది ఫలితాలు ప్రకటించనున్నారు

విరాళంను అందజేస్తున్న దృశ్యం

- **సాయిబాబా స్వర్ణ సింహాసనానికి లక్ష విరాళం**

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబర్ 10:

భద్రాచలంకు చెందిన డా. గోళ్ల భూపతి రావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. భద్రాచలంలోని సాయిబాబా ఆలయంలో స్వామివారి స్వర్ణ సింహాసనం తయారీ నిమిత్తం గోళ్ల భూపతిరావు, మంజుల రాణి దంపతులు గురువారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. తన చిన్నతనంలో స్థాపించిన సాయిబాబా ఆలయానికి స్వర్ణ సింహాసనం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కొంత భాగాన్ని పేదలు, ఆపన్నులకు సహాయం చేసేందుకు కేటాయించాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సమాజ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే పర్యావరణ పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందువరుసలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ల సుబ్బారావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





టీవీఆర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆటుపోట్లను తట్టుకున్న వారే నిజమైన కమ్యూనిస్టులు

- **వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్**

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబర్ 10

ఆటుపోట్లను ఎదుర్కొంటూ చివరి వరకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి నిలిచిన వారే నిజమైన కమ్యూనిస్టులని వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. భద్రాచలంలోని కేకే ఫంక్షన్ హాల్ లో అమరజీవి టీవీఆర్ చంద్రం జీవిత చరిత్ర ఆధారంగా ఆయన కుమారుడు జగన్ రచించిన 'ఎగరేసిన ఎర్రజెండా' పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వెంకట్ మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీల చీలిక అనంతరం టీవీఆర్ చంద్రం సీపీఐ(ఎం) పక్షాన నిబద్ధతతో నిలిచి, భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ నిర్మాణానికి కీలకంగా కృషి చేశారని గుర్తు చేశారు. అమరవీరులు, ఉద్యమ నాయకుల జీవిత చరిత్రలను పుస్తకాల రూపంలో నేటిత రానికి అందించడం అభినందనీయమ న్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడు తూ ఆదివాసీ, బడుగు, బలహీన వర్గాల కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరి త్రను దాచలేరన్నారు. టీవీఆర్ చంద్రం, బండారు చందర్రావు, ఎలమంచి సీతారా మయ్య, బీఎస్ రామయ్యలు భద్రాచలం ప్రాంతంలో పార్టీ నిర్మాణానికి నాలుగు స్తంభాలుగా నిలిచారని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటే శ్వర్లు, సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా , టీవీఆర్ చంద్రం కుటుంబ సభ్యులు, కా ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీకి సై

భద్రాచలం (డీడీ 9 వార్త), సెప్టెంబర్ 10

ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లు సైతం సిద్ధంగా ఉన్నారని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీ నివాసరావు అన్నారు. గురువారం భద్రా చలం పట్టణంలోని శిల్పినగర్ ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థుల అభ్యసన సామ ర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిపరమైన శిక్షణలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థి కేంద్రంగా బోధన సాగిస్తున్నారని తెలిపారు. గుణాత్మకమైన విద్యను అందించడంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, ఏ పోటీకైనా తాము సిద్ధమంటూ వారు ఉత్సాహంగా చెబుతున్నారని పేర్కొన్నారు. రెండు పా ఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంఈఓ అభినందించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలు, రెమిడియల్ తర గతులు, బేస్ లైన్ పరీక్షల నిర్వహణ సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ , 6, 7 తరగతుల విద్యార్థు లకు ఎల్ ఐపీ కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయులు బేస్ లైన్ పరీక్షలు ని ర్వహిస్తూ విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తిస్తున్నారని చెప్పారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొం దించేందుకు సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల సమష్టి కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని శ్రీనివాసరావు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల రిసోర్స్ పర్సన్ టి. రామకృష్ణ, ప్రధానోపాధ్యా యిని కృష్ణకుమారి, ఉపాధ్యాయురాలు స్రవంతి, స్వచ్ఛమిత



ఫత్తేషాపూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

జనగాం సెప్టెంబర్ 10 (డిడి9వార్త)బ్యూరో

రఘునాథపల్లి మండల పరిధిలోని ఫతేషా పూర్ గ్రామంలో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఫతేషాపూ ర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామపం చాయతీ వీఆర్వో నర్మద ప్రత్యేక ఆహ్వానితు రాలిగా హాజరయ్యారు.
కార్యక్రమంలో సర్పంచ్ అక్కెనపల్లి సుజాత, వార్డు సభ్యుడు యామంకి కొమురెల్లి, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్య క్షుడు యామంకి కృష్ణ, కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ యామంకి మనోహర్, కమిటీ సభ్యులు యామంకి మధు, యామంకి అశోక్, కుల పెద్దలు ఉప్ప లయ్య, రవి కొమురెల్లి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, దర్శన్, అనిల్ తదిత రులు పాల్గొన్నారు.



జగదీష్ కాలనీలో యువకుడి ఆత్మహత్య

భద్రాచలం టౌన్ , సెప్టెంబరు 10 (డిడి 9 వార్త)

భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో అనుగోజు ప్రభాకర్ (24) అనే యువకుడు గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి పోలీసుల కు సమాచారం అందించగా, ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడడా నికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉంది.



తాడ్వాయి ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి ప్రగతిబాటలు..!

- **కోతుల బెడద నివారణకు ప్రహరీగోడ నిర్మాణం**
- **మరుగుదొడ్ల మరమ్మతులతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు**
- **గ్రౌండ్‌లో మట్టి పోసి చదును చేయాలని సూచన**
- **ఉపాధ్యాయులకు ప్రత్యేక గదులు కల్పించాలని విజ్ఞప్తి**

ఏటూరునాగారంక్రైం... డీడీ 9వార్త:





తాడ్వాయి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ హైస్కూల్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు పాఠశాల ఆవరణను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు.ముఖ్యంగా పాఠశాలకు ప్రహ రీగోడ నిర్మాణానికి ఐటీడీఏ నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభమై ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

కోతుల బెడదకు చెక్..!

పాఠశాల ఆవరణలోకి కోతులు తరచూ ప్రవేశించడం వల్ల విద్యార్థులు,సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్ర హరీగోడ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా మారనుంది. పాఠశాల చుట్టూ రక్షణ గోడ పూ ర్తయితే ఆవరణ భద్రతతో పాటు విద్యార్థులకు రక్షణ కల్పించే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మరుగుదొడ్ల మరమ్మతులతో సౌకర్యం....

విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరిశుభ్రమైన వాతా వరణం, తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం.

విశాలమైన గ్రౌండ్‌కు మరింత మెరుగులు....

పాఠశాల ఆవరణలో విశాలమైన క్రీడా మైదానం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మట్టి పోసి చదును చేస్తే విద్యార్థులకు మరింత ఉప యోగకరంగా ఉంటుందని సూచిస్తున్నారు.క్రీ డల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు అనువైన మైదానం అందుబాటులో ఉంటే వారి ప్రతిభను మరింతగా వెలికితీసే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక గదులు కావాలి...

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యా యులు విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి ప్రత్యేక గదులు,అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.బోధనతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రణాళికలు రూపొం దించేందుకు ఉపాధ్యాయులకు అనుకూల వాతా వరణం అవసరమని పలువురు సూచిస్తున్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ....

ఈ ఆశ్రమ హైస్కూల్‌లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నా రు. ములుగు జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతంలోని పలు ప్రాంతాల నుంచి విద్యార్థు లు ఇక్కడ చదువుకుంటున్నట్లు తెలుస్తోంది. పాఠశాలలో విద్యాబోధనతో పాటు పౌష్టికాహా రం, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు అనుకూలంగా మారుతున్నాయి. కబడ్డీ,ఖోఖో, ఆర్చరీ,క్యారం,విలువిద్య,ఉప న్యాస పోటీలు తదితర విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని పలు షీల్డులు,బహుమతులు సాధించి నట్లు పాఠశాల వర్గాలు పేర్కొంటున్నాయి.

రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎదగాలంటే ప్రోత్సాహం అవసరం...

ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశా లల్లో ఈ పాఠశాల ప్రత్యేక గుర్తింపు పొందేలా విద్యార్థులు,ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.ఇప్పటికే వివిధ పోటీల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను రాష్ట్ర,జాతీయ స్థాయిలో మరింతగా ప్రోత్స హించేందుకు అవసరమైన ఆర్థిక సహకారం, క్రీడా సామగ్రి అందించాలని కోరుతున్నారు. పాఠశాల ఆవరణ పచ్చని చెట్లతో, విశాలమైన స్థలంతో ఆహ్లాదకరంగా ఉండటంతో యూనివ ర్సిటీని తలపించేలా ఉందని స్థానికులు అభిప్రా యపడుతున్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాలను మరింత అభివృద్ధి చేసి విద్య, క్రీడా రంగాల్లో రా ష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలోనూ గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులు, తల్లిదం డ్రులు,స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

ఊరట్టం అభివృద్ధికి ప్రభుత్వం ప్రగతిబాటలు..!

- **వరద ముప్పు నుంచి పంటలకు రక్షణగా కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు**
- **జంపన్నవాగుపై హైలెవల్ బ్రిడ్జికి భారీగా నిధుల మంజూరు**
- **తాగునీటి సమస్యకు చెక్.. రెండు వాటర్ ట్యాంకులకు రూ.60 లక్షలు**
- **ఆశ్రమ పాఠశాల పీజీ హెచ్ఎంకు విశిష్ట సేవా అవార్డు**
- **గ్రామస్తులకు స్వయం ఉపాధి కల్పించేందుకు తేనెటీగల పెంపకానికి ప్రోత్సాహం**
- **అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేసిన సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చేర్వ రవీందర్**

ఏటూరునాగారంక్రైం,, డీడీ 9 వార్త



తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రగతిబాటలు వేస్తోంది. గ్రామ సమస్యలను పలుదఫాలుగా ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులకు కార్యరూపం దాల్చుతున్నాయి.ముఖ్యంగా వర్షాకాలంలో జంపన్నవాగు వరదల కారణంగా పంటలకు ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో రైతులకు రక్షణ కల్పించేలా కరకట్ట నిర్మాణానికి అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

పంటలకు రక్షణగా కరకట్ట....

వర్షాకాలంలో జంపన్నవాగు ఉధృతంగా ప్రవ హించే సమయంలో పరివాహక ప్రాంతంలోని పంట పొలాలకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టేందుకు ఇరిగేషన్ అధికారులు ఊరట్టం గ్రామాన్ని సందర్శించారు.కరకట్ట నిర్మాణానికి అనువైన ప్రాంతాలను పరిశీలించి ప్రతిపాదన లు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రహదారికి ఇరు వైపులా, వరద ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 500 మీటర్ల మేర రక్షణ నిర్మాణాలు చేపట్టే లా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం.

తాగునీటికి రూ.60 లక్షలు...

గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.60 లక్షలు మంజూరు చేయడం పట్ల గ్రా మస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో ఎదురయ్యే నీటి సమస్యలకు శాశ్వత పరిష్కా రం చూపే దిశగా ఈ పనులు ఉపయోగపడతా యని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

రోడ్లకు భారీ నిధులు...

ఊరట్టం గ్రామానికి రవాణా సౌకర్యాలను మె రుగుపరిచేందుకు రెండు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఊరట్టం-కాల్వపల్లి రహదారి నిర్మా ణానికి సుమారు రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు పేర్కొం టున్నారు. అలాగే స్తూపం నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి నిర్మాణానికి సుమారు రూ.3.50 కోట్లతో పనులు చేపట్టి, సీసీ పనులను పూర్తి చే సినట్లు సమాచారం.

జంపన్నవాగుపై హైలెవల్ బ్రిడ్జి....

ఊరట్టం సమీపంలోని జంపన్నవాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడం మరో కీలక పరిణామంగా మారింది. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో రాకపోకల కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండటంతో ఈ వంతెన నిర్మాణం పూర్తయితే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ముఖ్యంగా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయంలో లక్షలా ది మంది భక్తులకు, స్థానిక గ్రామాల ప్రజలకు రవాణా ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది.

ఆశ్రమ పాఠశాలకు అభివృద్ధి చేయూత....

ఊరట్టం గిరిజన ఆశ్రమ హైస్కూల్ అభివృద్ధికి ఐటీడీఏ అధికారులు చేయూతనందిస్తున్నా రు. పాఠశాలలో అవసరమైన మైనర్ రిపేర్లు, మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడంతో త్వరలో పనులు చేపట్టనున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ఆశ్రమ పాఠశా లకు ఈ నిధులు కొంత ఊరటనిచ్చేలా ఉన్నాయ ని పాఠశాల నిర్వాహకులు పేర్కొంటున్నారు.

పీజీ హెచ్ఎంకు విశిష్ట సేవా అవార్డు....

ఊరట్టం ఆశ్రమ హైస్కూల్‌లో పీజీ హెచ్ఎంగా సేవలందిస్తున్న కల్తి శ్రీనివాస్ సేవలను ప్రభుత్వం గుర్తించింది. సెప్టెంబర్ 15న జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో ఆయనకు విశిష్ట సేవా అవా ర్డును అందజేసినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. మారుమూల గిరిజన ప్రాంతంలో విద్యార్థుల అభివృద్ధికి,విద్యాబోధనకు అం దిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం పట్ల ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


స్వయం ఉపాధికి తేనెటీగల పెంపకం...


గ్రామస్తులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహిం చేందుకు కూడా చర్యలు చేపట్టాలని స్థాని కులు కోరుతున్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న ఊరట్టంలో తేనెటీగల పెంపకం ద్వారా గిరిజన కుటుంబాలకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

సీతక్కకు కృతజ్ఞతలు.....

ఊరట్టం గ్రామ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులకు సహకరిస్తున్న మంత్రి సీతక్కకు గ్రామస్తులు,ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు గ్రామాన్ని సందర్శించి అభివృద్ధి పనులపై పరిశీలన చేయడం వెనుక మేడారం సర్పంచ్ భారతి-వెంకన్న, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చేర్వ రవీందర్ తదితరుల కృషి ఉందని పేర్కొన్నారు. ఊరట్టం అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ రూపురేఖలు మరింత మారనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.







తూంకుంటలో అక్రమార్కుల బరితెగింపు..!

- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి కేటాయించిన స్థలం స్వాహా..!
- సర్వే నంబర్ 156 కు ఆనుకుని ఉన్నప్రభుత్వ భూమి గల్లంతు..!
- కైంకర్యం చేసిన భూమి విలువ రూ.40 కోట్ల పైమాటే ..!
- నిజాలు నిగ్గు తేల్చాలంటున్న స్థానికులు..!
- పత్తాలేని రెవెన్యూ అధికారులు..!
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం..!
- అంతా మాజీ సర్పంచ్ కనుసన్నల్లోనే అక్రమాల తంతు..!



డి డి 9 వార్త. బ్యూరో చీఫ్ :

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, తూంకుంట డివిజన్ పరిధిలో అక్రమార్కుల అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. హైదరాబాద్ కరీంనగర్ రాజీవ్ రహదారి ప్రధాన రహదారి పక్కన, 'కథ' హోటల్ వెనుక భాగంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి, కాందిశీకుల భూములు యథేచ్ఛగా అన్యాక్రాంతమవుతున్నాయి. కాందిశీకుల భూములను చెరబట్టిన ఘటన మరవకముందే, తాజాగా ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని సైతం యథేచ్ఛగా ఆక్రమించిన వైనం వెలుగులోకి వచ్చింది. ప్రజల అవసరాల కోసం నిర్మించాల్సిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన స్థలాన్నే అక్రమార్కులు స్వాహా చేశారు. కళ్లముందే కోట్ల రూపాయల ప్రజా ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి గల్లంతు.!

2021 సంవత్సరంలో నాటి మంత్రి చామకూర మల్లారెడ్డి రాజీవ్ రహదారి పక్కన, కథ హోటల్ వెనుక ఉన్న 156 సర్వే నంబర్‌కు ఆనుకుని ఉన్న 3 ఎకరాల ప్రభుత్వ భూమిలో 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం' నిర్మాణానికి శంకుస్థాపన చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే, శంకుస్థాపన జరిగి ఏళ్లు గడుస్తున్నా అక్కడ ఎలాంటి భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, ఇదే అదునుగా భావించిన సర్వే నంబర్ 156 లో పట్టా భూమి కలిగిన అక్రమార్కులు, దానికి ఆనుకుని ఉన్న సుమారు 1 ఎకరం ప్రభుత్వ భూమితో పాటు గాయత్రీ మాత టెంపుల్‌కు సంబంధించిన స్థలాన్ని కూడా దురాక్రమించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ కైంకర్యం చేసిన భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.50 కోట్ల పైమాటే ఉంటుందని అంచనా!

ప్రభుత్వ భూమిలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం పై డిడి9 వార్త పత్రికలో వరుస కథనాలు

కథ కిచెన్ వెనుకాల ప్రభుత్వ భూమిలో నాలాను ఆక్రమించి నిర్మించిన భారీ షెడ్డు (ఫంక్షన్ హాల్)అక్రమ నిర్మాణం పై డిడి9 వార్త పత్రిక ఆనాడే వరుస కథనాలు ప్రచురించింది. షెడ్డు మొదట ప్రభుత్వ స్థలంలో నాలాను ఆక్రమించి నిర్మిస్తున్నారని తేల్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు టీపీఓ శ్రీదర్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు తో కలిసి తొలుత నిర్మించిన షెడ్డును కూల్చివేశారు.దీంతో సంబంధిత అక్రమ నిర్మాణ దారులు కొందరు ప్రముకులతో మధ్యవర్తిత్వం చేయించారని ఆరోపణలు సైతం వచ్చాయి.దీంతో డీల్ కు దుర్చుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం అని కూల్చిన చోటే అదే టౌన్ ప్లానింగ్ అధికారులు మరల సక్రమమన్నట్లు షెడ్డు పూర్తయ్యేంతవరకు వరకు ఎన్ని పిర్యాదులు వచ్చినా పట్టించుకోకుండా అప్పటి టీపీఓ శ్రీధర్ అక్రమార్కులకు అండగా నిలబడి కలెక్టర్ ఆదేశాలు సైతం పక్కన పెట్టి షెడ్డు పూర్తి చేసేందుకు శతవిధాలా ప్రయత్నించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

చివరికి టీపీఓ శ్రీధర్ లాంగ్ లీవ్ పెట్టుకుని మరి షెడ్డు నిర్మాణానికి సహకారం అదించినట్లు ఆరోపణలు వచ్చాయి.అప్పటి శామీర్ పేట తహసీల్దార్ సైతం ఈ షెడ్డు అక్రమ నిర్మాణంలో భాగం అయ్యారనే ఆరోపణ కూడా ఉంది. ఇలా సమాచారం తెలుసుకున్న ఏసీబీ నిఘా పెట్టి తహసీల్దార్ సుచరితను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న విషయం విదితమే. అయినప్పటికీ ఈ రోజు వరకు షెడ్డు వివాదాల నడుమ పూర్తి అయిన ప్రారంభానికి నోచుకోలేదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు షెడ్డుసీజ్ చేసి కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

అంతా మాజీ సర్పంచ్ కనుసన్నల్లోనే అక్రమాల తంతు..!

ప్రభుత్వ భూముల దురాక్రమణ, ఇవాక్యూ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ షెడ్ల భూభాగోతా లన్నీ తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ కుటుంబ సభ్యుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని స్థానికులు బహిరంగంగానే పేర్కొంటున్నారు. హైవే పక్కన ఉన్న కథ హోటల్ వైపు మాత్రమే ఎద్దు నగేష్ కుటుంబ సభ్యులకు పట్టా భూమి ఉందని, దానికి సంబంధించి ఇటీవల రోడ్డు విస్తరణలో వారు రూ.38 కోట్ల భారీ నష్టపరిహారాన్ని పొందారని వారు వెల్లడించారు. కథా హోటల్‌కు అవతలి వైపు ఎదురుగా ఉన్న భూమి అంతా నాటి కాందిశీకులకు (ఇవాక్యూ ప్రాపర్టీ) చెందినదని, అక్కడ వారికి ఒక్క గజం స్థలం కూడా లేదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. "ఒకవేళ ఆ భూమి వారి స్వంత భూమే అయితే ఇన్ని రోజులు వారి స్వాధీనంలోకి ఎందుకు తీసుకోలేదు?" అని గ్రామస్థులు నిలదీస్తున్నారు. రోడ్డు విస్తరణ జరిగి స్థలం చదును కావడమే ఆలస్యం.. రూ.15 కోట్లకు పైగా విలువ చేసే 1500 చదరపు గజాల కాందిశీకుల భూమిని (ఇవాక్యూ ప్రాపర్టీ) దురాక్రమించి ఏకంగా 8 అక్రమ షెడ్లను నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.


షెడ్డు నిర్మాణం ప్రారంభంలో డిడి9 వార్త తీసిన ఫోటో(ఫైల్ ఫోటో)



షెడ్డు పూర్తయిన తర్వాత

నిజాలు నిగ్గు తేల్చాలంటున్న స్థానికులు..!

కళ్లముందే కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ, కాందిశీకుల భూములు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఏడీ (అసిస్టెంట్ డైరెక్టర్) సర్వే నిర్వహించి, 156 సర్వే నంబర్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని, కథ హోటల్ ఎదురుగా అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లను వెంటనే తొలగించి, ఇవాక్యూ ప్రాపర్టీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా, విలువైన ప్రజా ఆస్తులను ఆక్రమించిన బాధ్యులపై, వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.







This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.